


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 9 సంచిక : 302 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | శనివారం 4 జూలై 2026 | వెల : 1/-రూ ॥


VOLUME :9 ISSUE :302 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | SAT 4 JULY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# సందిగ్ధంలో అన్నదాతలు

## రెగ్యులర్ పంటలా - ఆరుతడి పంటలా?

- ఎటూ తేల్చుకోలేని స్థితిలో అన్నదాత
- ఖరీఫ్ సీజన్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్న ఎల్‌నినో
- వర్షాలు కురవకపోవడంతో వరి సాగుకు ఇబ్బందులు
- జిల్లాల్లో తగ్గిన వరి సాగు - వర్షాల కోసం ఎదురు చూస్తున్న రైతన్నలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గుము ఖం పట్టడంతో జలాశయాలు నీటి ఎద్దడిని ఎదుర్కొంటు న్నాయి. ఏ పంటలు సాగుచేయాలో తెలియక రైతులు సతమతం అవుతున్నా రు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని ప్రభుత్వం సూచి స్తున్నా అన్నదాతలు మొగ్గు చూపడంలేదు. వరి పండే నేలల్లో ఇతర పంటలు సాగయ్యే అవకాశం లేదని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ఆరుతడి పంటలు సాగు చేయాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారులు కోరుతున్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులతో జిల్లాల్లో

- మిగతా2లో



## తీరందాటిన నైరుతి రుతుపవనాలు

- దక్షిణాది రాష్ట్రాల్లో భారీగా వర్షాలు, వరదలు
- మత్స్యకారులకు ఐఎండీ హైఅలర్ట్?!
- నైరుతి రుతుపవనాలతో దేశవ్యాప్తంగా వర్షాలు
- పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదలు రావచ్చని ఐఎండీ హెచ్చరిక

- మిగతా2లో

## విజయవాడలో గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో
# పవన్ కల్యాణ్ భేటీ

- వివిధ అంశాలపై గవర్నర్ తో ఫలప్రదమైన చర్చ జరిగిందని వెల్లడించిన పవన్
- అంతకుముందు సైబర్ క్రైమ్ ఐజీ ఆకే రవికృష్ణతో సమావేశం
- గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై 'ఈగల్' విభాగం నివేదిక సమర్పణ
- సోషల్ మీడియా వేధింపులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఐజీ వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుక్రవారం నాడు రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సాయంత్రం పవన్ విజయవాడలోని లోక్ భవన్ కు వెళ్లారు. ఈ భేటీ చాలా ఆత్మీయంగా, ఫలప్రదంగా జరిగిందని పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా తెలిపారు. పలు అంశాలపై ఇరువురూ చర్చించుకున్నారని, గవర్నర్ మార్గదర్శకత్వం, ఆతిథ్యం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. అంతకుముందు, పవన్ కల్యాణ్ మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో 'ఈగల్' విభాగం

- మిగతా2లో



## వారసత్వ సంపద మీ సొత్తు కాదు

- పాకిస్థాన్‌పై భారత్ ఘాటు వ్యాఖ్యలు
- తక్షశిలలో పాకిస్థాన్ చేపట్టిన పునర్నిర్మాణ పనులపై తీవ్ర వివాదం
- నిబంధనలకు విరుద్ధంగా పనులు ఆపకపోతే ప్రమాద జాబితాలో చేర్చుతామని యునెస్కో హెచ్చరిక
- వారసత్వ సంపద ప్రపంచానిదని, ఏ ఒక్క దేశానిది కాదని స్పష్టం చేసిన భారత్
- తక్షశిలను ప్రపంచ వారసత్వ జాబితా నుంచి తొలగిస్తామని కూడా హెచ్చరించిన యునెస్కో


- మిగతా2లో




## ఉగ్రవాద నిర్మూలనకు ప్రపంచ దేశాలు సహకరించాలి

- ఉగ్రవాదానికి మద్దతు ఆపితేనే సింధు జలాల ఒప్పందం పునరుద్ధరణ: భారత్
- సింధు జలాల ఒప్పందంపై భారత్ కీలక వ్యాఖ్యలు
- ఉగ్రవాదానికి పాకిస్థాన్ మద్దతు పూర్తిగా, శాశ్వతంగా వీడే వరకు ఒప్పందం ఉండదని స్పష్టం
- అఫ్గానిస్థాన్‌పై పాక్ వైమానిక దాడుల్ని కూడా ఖండించిన ప్రభుత్వం

- మిగతా2లో



## పాకిస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం

- పాకిస్థాన్‌లో లోయలో పడిపోయిన ప్రయాణికుల బస్సు
- ప్రమాదంలో కనీసం 40 మంది మృతి, 8 మందికి గాయాలు
- బ్రేకులు ఫెయిల్ కావడం, అధిక ప్రయాణికులే కారణం!

2లో

# గూగుల్ కంటే ఇవే ఎక్కువ సంతోషం కలిగించాయి

- గూగుల్ కంటే కుప్పం ప్రాజెక్టులే ఎక్కువ సంతోషాన్నిచ్చాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్య
- కుప్పంలో రూ.9,322 కోట్ల విలువైన 27 పరిశ్రమలకు వర్చువల్‌గా శంకుస్థాపన
- అడిడాస్ షూస్, విమానాల తయారీ వంటి కీలక కంపెనీలతో వేల ఉద్యోగాలకు అవకాశం
- శంకుస్థాపన రోజే ప్రాజెక్టుల ప్రారంభ తేదీలను ప్రకటించిన పారిశ్రామికవేత్తలు
- దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పాన్ని తీర్చిదిద్దుతానని ముఖ్యమంత్రి హామీ






**పెన్ పవర్ డెస్క్:**"గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన చేసిన నాటి కంటే, ఇవాళ జరిగిన కార్యక్ర మాలతోనే నాకు ఎక్కువ సంతోషంగా ఉంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తన సొంత నియోజకవర్గమైన కుప్పం రూపురేఖలను మార్చే భారీ పారిశ్రామిక ప్రగతికి శ్రీకారం చుట్టిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం గుడుపల్లె మండలం పొగురుపల్లిలో "స్వర్ణ కుప్పం.. పెట్టుబడుల వేదిక" పేరుతో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ వేదికపై నుంచి వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో, వేలాది మందికి ఉద్యోగాలు కల్పించే పలు కీలక ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు.

- మిగతా2లో

## జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్‌తో సీమ దశ మారిపోతుంది

- సున్నపురాళ్లపల్లి వద్ద జేఎస్‌డబ్ల్యూ గ్రీన్ స్టీల్ ప్లాంట్ పనులకు చంద్రబాబు శ్రీకారం
- ప్రకటన విడుదల చేసిన నారా లోకేశ్
- సీమ దశాబ్దాల కలను నిజం చేస్తూ చారిత్రాత్మక అడుగు వేశామని వ్యాఖ్య
- ఈ ప్రాజెక్టుతో స్థానిక యువతకు వేలాది ఉద్యోగాలు లభిస్తాయని ధీమా
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏపీని ప్రగతి పథంలో నిలుపుతామన్న లోకేశ్



**పెన్ పవర్ డెస్క్:**రాయలసీమ ప్రజల దశాబ్దాల కల అయిన కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణంలో మరో చారిత్రాత్మక అడుగు పడిందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం క్షేత్రస్థాయిలో పనులను వేగవంతం చేశామని ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ రూపురేఖలు మారనున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో విజయనగరంలో జేఎస్‌డబ్ల్యూ పారిశ్రామిక పార్కు పనులను కూడా ప్రారంభించినట్లు పేర్కొన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలోని సున్నపురాళ్లపల్లి వద్ద

- మిగతా2లో



# మోదీ 3 దేశాల టూర్ ఖరారు

- 40ఏళ్లలో తొలిసారి న్యూజిలాండ్‌లో పర్యటన
- జులై 6 నుంచి 11 వరకు ప్రధాని మోదీ విదేశీ పర్యటన
- ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో పర్యటించనున్న పీఎం
- దాదాపు 40 సంవత్సరాల తర్వాత ఒక భారత ప్రధాన మంత్రి న్యూజిలాండ్‌లలో పర్యటించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం

- మిగతా2లో

## ఎడిటర్ వ్యూ

# 'సవాళ్ల' రాజకీయంలో ప్రజలే సమిధలు!

తెలంగాణలో అధికార పార్టీ కాంగ్రెస్ వర్సెస్ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ ఎస్ మధ్య గురువారం రోజు రోజంతా సవాళ్ల రాజకీయం సాగింది. నువ్వా-నేనా అన్నట్టుగా ఉదయం 8 గంటల నుంచే ఈ హడావుడి .. రాజకీయ విమర్శలు సంచలనం సృష్టించాయి. ఇలా.. ఉదయం నుంచి దాదాపు సాయంత్రం 6 గంటల వరకు సాగిన ఈ రాజకీయ కొట్లాటలో ఇరు పక్షాలు సాధించింది ఏమైనా ఉందా? అనే ప్రశ్న తప్ప మరొకటి లేదు. కానీ, ఈ రాజకీయ యాగీ కారణంగా సాధారణ ప్రజలకు చుక్కలు కనిపించాయి. బంజారాహిల్స్ నుంచి గన్ పార్క్ వరకు.. అసెంబ్లీ నుంచి కంచన్‌బాగ్ దాకా కూడా.. పోలీసులు నిర్బంధాలు విధించారు. ఈ రహదారులపై నిషేధాజ్ఞలు కొనసాగాయి. సాధారణ వాహనాలు, పౌరులను ఈ దారుల్లో నియంత్రించారు. ఫలితంగా విధులకు వెళ్లాల్సిన ఉద్యోగులు, పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, కళాశాలలకు వెళ్లాల్సిన వారు కూడా తీవ్ర నరకం చవిచూశారు. ప్రత్యామ్నాయ మార్గాలను సూచించేందుకు కూడా సమయం లేకపోవడం, రాజకీయంగా ఒక్కసారిగా ఉద్రిక్తతలు పెరగడంతో పోలీసులు కూడా చేతులు ఎత్తేసిన పరిస్థితి కనిపించింది. ముఖ్యంగా అధికార పక్షం నుంచి మంత్రులే రోడ్డెక్కడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. మరోవైపు బొల్లారం, బోడుప్పల్‌లో టీఆర్ ఎస్ అధ్యక్షురాలు కవిత ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన నిరసన కూడా దీనికి కలిసి వచ్చింది. ఇలా.. మొత్తంగా గురువారం హైదరాబాద్ నగరంలో ప్రజలు అగచాట్లు పడ్డారు.

**భారీ అసహనం..**

ఇటు ప్రభుత్వం, అటు ప్రధాన ప్రతిపక్షం వైఖరిపై సాధారణ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేయడం గమనార్హం. ఎవరికోసం ఈ సవాళ్లు అంటూ.. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా అప్పులపై సవాళ్లు రువ్వుకోవడాన్ని చాలా మంది ఎద్దేవా చేశారు. అధికారంలో ఎవరు ఉన్నా.. అప్పులు చేస్తున్నారని.. తర్వాత దీనిని రాజకీయం చేస్తున్నారని ఓయూ విద్యార్థి సంఘం నాయకులు విమర్శించారు. ఏతా వాతా ఎలా చూసుకున్నా.. సవాళ్ల రాజకీయంలో సాధారణ ప్రజలే సమిధలుగా మారారని అంటున్నారు.

## వారసత్వ సంపద మీ సొత్తు కాదు..

ప్రపంచ వారసత్వ ప్రదేశమైన తక్షశిలలోని రెండు చారిత్రక కట్టడాల వద్ద పాకిస్థాన్ చేపట్టిన పునర్నిర్మాణ పనులపై తీవ్ర దుమారం రేగింది. ఈ వ్యవహారంపై ఐక్యరాజ్యసమితి సాంస్కృతిక విభాగం (యునెస్కో) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయగా, భారత్ కూడా ఘాటుగా స్పందించింది. ఈ అంశంపై న్యూఢిల్లీలో విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. వారసత్వ సంపద, ముఖ్యంగా యునెస్కో గుర్తించిన ప్రదేశాలు ఏ ఒక్క వ్యక్తికి లేదా దేశానికి చెందినవి కావని స్పష్టం చేశారు. "అవి మొత్తం ప్రపంచానికి చెందినవి. మన వారసత్వాన్ని కాపాడుకోవడం, పరిరక్షిం చడం అందరి సమిష్టి బాధ్యత" అని ఆయన అన్నారు. పురావస్తు కట్టడాల పరిరక్షణ నియమాలను పాకిస్థాన్ ఉల్లంఘిస్తోందన్న నివేదికలపై ఆయన ఈ విధంగా స్పందించారు. పాకిస్థాన్‌లోని ప్రముఖ పత్రిక 'డాన్' కథనం ప్రకారం, తక్షశిలలోని కట్టడాల సమగ్రతను దెబ్బతీసేలా ఉన్న పునర్నిర్మాణ పనులను వెంటనే వెనక్కి తీసుకోవాలని యునెస్కో పాక్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. లేనిపక్షంలో ఆ ప్రదేశాలను 'ప్రమాదకర జాబితా'లో చేర్చుతామని హెచ్చరించింది. అంతేకాకుండా, అనవసరమైన జోక్యం కారణంగా తక్షశిలను ప్రపంచ వారసత్వ జాబితా నుంచి తొలగించడానికి కూడా వెనుకాడబోమని యునెస్కో స్పష్టం చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. తక్షశిలలోని మొహ్రా మొరాదు, సిర్కాప్‌లో పంజాబ్ పురావస్తు శాఖ చేపట్టిన పనులపై సమాచారం, చిత్రాలను మూడో పక్షం పారిస్‌లోని పాక్ శాశ్వత ప్రతినిధికి పంపడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై జూన్ 12న యునెస్కో, పాక్ పురావస్తు శాఖ అధికారులు సంయుక్తంగా తక్షశిలను సందర్శించారు. నిర్మాణాలకు ముందు, తర్వాత తీసిన ఫొటోలు, వినియోగించిన మెటీరియల్‌పై ల్యాబ్ రిపోర్టులు సమర్పించాలని యునెస్కో కోరింది. ప్రపంచ వారసత్వ కట్టడాల పునరుద్ధరణలో సిమెంట్ వాడటం యునెస్కో నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించడమేనని నిపుణులు చెబుతున్నారు. ఈ వివాదం కారణంగా ప్రపంచ వారసత్వ జాబితాలో మరో 24 ప్రదేశాలను చేర్చాలన్న పాకిస్థాన్ ప్రయత్నాలకు ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది.

## పాకిస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం

పాకిస్థాన్‌లో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ప్రయాణికులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి లోతైన లోయలో పడిపోవడంతో కనీసం 40 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సుల సరిహద్దులోని షెరనీ జిల్లాలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతున్న ఈ ప్రయాణికుల బస్సు, దానా సర్ ప్రాంతంలోని పర్వత రహదారిపై ప్రయాణిస్తుండగా ఉదయం 8 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. బస్సులో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం, బ్రేకులు విఫలం కావడం వల్లే ఈ ఘోరం జరిగిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రమాదకరమైన మలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు ఒక్కసారిగా లోయలోకి దూసుకెళ్లింది. ప్రారంభంలో ఈ బస్సు 36 మంది ప్రయాణికులతో బయలుదేరినప్పటికీ, మార్గమధ్యంలో మొరాయించిన మరో వాహనంలోని ప్రయాణికులను కూడా ఎక్కించుకోవడంతో మొత్తం ప్రయాణికుల సంఖ్య 48కి చేరింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే '1122' అత్యవసర సిబ్బంది, స్థానిక అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని జోబ్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘోర ప్రమాదంపై బలూచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగ్తీ ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించగా, పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# గూగుల్ కంటే ఇవే ఎక్కువ సంతోషం కలిగించాయి

**పెట్టుబడుల కుంభవృష్టి.. ఉద్యోగాల జాతర**

ఒకప్పుడు మారుమూల ప్రాంతంగా ఉన్న కుప్పం, ఇప్పుడు అభివృద్ధి కేంద్రంగా మారుతోందని చంద్రబాబు అన్నారు. మొత్తం రూ.9,322 కోట్ల పెట్టుబడులతో 27 పరిశ్రమలు కుప్పంలో కొలువుదీర నున్నాయని ప్రకటించారు. ఫుట్‌వేర్ నుంచి విమానాల తయారీ వరకు వివిధ రంగాలకు చెందిన ప్రఖ్యాత కంపెనీలు తమ యూనిట్లను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నాయి. ఇందులో భాగంగా ప్రపంచ ప్రఖ్యాత బ్రాండ్ అడిడాస్ ఫుట్‌వేర్ తయారీ యూనిట్‌కు సీఎం భూమిపూజ చేశారు. హ్వాసెంగ్ గ్రూప్ ఆధ్వర్యంలో రూ.899 కోట్ల పెట్టుబడితో ఏర్పాట వుతున్న ఈ పరిశ్రమ ద్వారా ఏకంగా 20,145 మందికి ఉపాధి లభించనుంది.

దేశంలోనే తొలి బ్యాటరీ అనోడ్ మెటీరియల్ ప్లాంట్‌కు కుప్పంలో శ్రీకారం చుట్టారు. అథా గ్రూప్ రూ.2,081 కోట్ల భారీ పెట్టుబడితో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేస్తుండగా, దీని ద్వారా 2,600 మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఏ

వియేషన్ రంగంలోనూ కుప్పం తనదైన ముద్ర వేయనుంది. పయనీర్ క్లీన్ యాంప్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.150 కోట్ల పెట్టుబడితో టూ సీటర్ ట్రైనర్ విమానాల తయారీ యూనిట్‌ను నెలకొల్పనుంది. దీనివల్ల 1,400 మందికి ఉపాధి దొరుకుతుంది. వీటితో పాటు ఎంఎఫ్ క్లోతింగ్ (గార్మెంట్స్), న్యూట్రి ఫీడ్స్ (చికెన్ ప్రాసెసింగ్), ఫామ్ అమినో అగ్రిటెక్ (కర్కుమిన్ ఎక్స్‌ట్రాక్షన్) వంటి అనేక ఇతర పరిశ్రమల నిర్మాణాలకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

**శంకుస్థాపన రోజే ప్రారంభ తేదీలు**

ఈ సందర్భంగా పరిశ్రమలకు ఏపీ ప్రభుత్వం అందిస్తున్న సహకారం అద్భుతంగా ఉందని పారిశ్రామికవేత్తలు ప్రశంసించారు. ప్రభుత్వ ప్రోత్సాహం చూశాక, పనులను మరింత వేగంగా పూర్తి చేయాలనే ఉత్సాహం కలుగుతోందని తెలిపారు. శంకుస్థాపన రోజే ప్రారంభోత్సవ తేదీలను నిర్దేశించుకుని పనిచేయాలని పారిశ్రామికవేత్తలకు సీఎం సూచించగా, వారు వేదికపై నుంచే తమ ప్రాజెక్టుల ప్రారంభ తేదీలను ప్రకటించడం విశేషం. అనంతరం ఆయా కంపెనీల ప్రతినిధులతో ముఖాముఖి నిర్వహించిన సీఎం, వారి ఉత్పత్తులు, పనితీరు గురించి ఆరా తీశారు.

**కుప్పం నా బాధ్యత.. అభివృద్ధి నా ఆశయం**

ఈ సభలో ప్రసంగించిన చంద్రబాబు, కుప్పం ప్రజలు తనను 8వ సారి ఎమ్మెల్యేగా గెలిపించారని, వారి దీవెనలే తనకు శ్రీరామరక్ష అని అన్నారు. "నేను ఎక్కడున్నా నా ఆలోచనలు కుప్పం మీదే ఉంటాయి. దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పాన్ని తయారు చేయాలన్నది నా కోరిక. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలి, అందులో కుప్పం ముందుండాలి," అని ఆయన ఆకాంక్షించారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన యువతను అందించే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అభివృద్ధిని అడ్డుకునే వారి తోకలు కత్తిరిస్తానని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలతో పాటు, ఇస్కాన్ టెంపుల్ నిర్మాణం, బీసీ, ఓసీ కుటుంబాలకు రూఫ్‌టాప్ సోలార్ ప్రాజెక్టు, పరిశ్రమల కోసం విద్యుత్ సబ్‌స్టేషన్లు, హెరిటేజ్ గ్రానైట్ స్టోన్ క్లస్టర్ వంటి పలు అభివృద్ధి పనులకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, చిత్తూరు జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్‌తో సీమ దశ మారిపోతుంది

- మొదటి పేజి తరువాయి

2 మిలియన్ టన్నుల సామర్థ్యంతో జేఎస్‌డబ్ల్యూ గ్రీన్ స్టీల్ ప్లాంట్, 350 మెగావాట్ల సామర్థ్యంతో జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ ప్లాంట్ పనులకు ఇవాళ సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టడం తెలిసిందే. దీనిపై లోకేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, రాయలసీమ ప్రాంతం ఒక ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నిలపాలన్న కూటమి ప్రజా ప్రభుత్వ ఉక్కు సంకల్పానికి ఈ స్టీల్

ప్లాంట్ నిదర్శనమని లోకేశ్ అభివర్ణించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'తో రాష్ట్రాన్ని మళ్లీ ప్రగతి పథంలో నిలుపుతామని ఆయన స్పష్టం చేశారు.

# మోదీ 3 దేశాల టూర్ ఖరారు

ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 6 నుంచి 11 వరకు ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో పర్యటించను న్నారు. ఈ 3 దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే దిశగా మోదీ ఈ పర్యటన చేయనున్నా రని విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) శుక్రవారం వెల్లడిం చింది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ మొదట ఇండోనేషియాను సందర్శిస్తారు. ఆ తర్వాత ఆస్ట్రేలియాకు ప్రయాణమవుతారు. అక్కడ ఆయన ప్రధాన అధికారిక కార్యక్రమాలు మెల్‌బోర్న్‌లో జరుగుతాయి. అనంతరం న్యూజిలాండ్‌కు వెళ్లి తన పర్యటనను ముగిస్తారని ఎంఈఏ కార్యదర్శి (ఈస్ట్) రుద్రేంద్ర టాండన్ తెలిపారు.

**40 ఏళ్లలో మొదటిసారి**

ప్రధాని మోదీ న్యూజిలాండ్ పర్యటన ఎంతో ప్రత్యేకమైనది. దాదాపు 40 సంవత్సరాల తర్వాత ఒక భారత ప్రధాన మంత్రి ఆ దేశంలో పర్యటించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. వచ్చేవారం ప్రధాని మోదీ న్యూజిలాండ్‌లో తన మొదటి అధికారిక పర్యటన చేయనున్నట్లు ఆ దేశ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ ఈ రోజు ఉదయం అధికారికంగా ప్రకటించారు. "భారత ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే వారం న్యూజిలాండ్‌లో తన మొదటి అధికారిక పర్యటన చేయనున్నారని ప్రకటించడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను" అని లక్సన్ తన సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అయితే ఈ పర్యటన గురించి కచ్చితమైన తేదీలను ఆయన వెల్లడించలేదు. ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత వేగంగా అభివృద్ధి

చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారతదేశం ఒకటి అని కొనియాడిన లక్సన్, న్యూజిలాండ్ ఆర్థిక శ్రేయస్సుకు భారత్ ఎంతో కీలకమైనదని స్పష్టం చేశారు. "ఏప్రిల్‌లో కుదిరిన 'న్యూజిలాండ్-ఇండియా ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్' (ఎఫ్‌టీఏ) ద్వారా ఇరుదేశాల మధ్య సంబంధాలను మేము తదుపరి స్థాయికి తీసుకెళ్తున్నాం. ఇది న్యూజిలాండ్?కు మరిన్ని ఉద్యోగాలను, అధిక ఎగుమతులను, బలమైన ఆర్థిక వృద్ధిని అందిస్తుంది" అని పేర్కొన్నారు. ఈ ఒప్పందం కొత్త అవకాశాలను తెరుస్తుందని, న్యూజిలాండ్ వస్తు, సేవలకు 1.4 బిలియన్ల (140 కోట్ల) జనాభా కలిగిన భారీ మార్కెట్‌ను అందుబాటులోకి తెస్తుందని లక్సన్ అన్నారు. ఇది కివి (న్యూజిలాండ్) సమాజంలోకి మరింత ఆదాయాన్ని తీసుకువస్తుందని చెప్పారు.

# తీరందాటిన నైరుతి రుతుపవనాలు

నైరుతి రుతుపవనాలు పశ్చిమ రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాలు తప్ప దేశంలోని దాదాపు అన్ని ప్రాంతాలకు విస్తరించాయి. వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తాజా అల్పపీడన ప్రభావంతోపాటు, ఇతర వాతావరణ పరిస్థితుల వల్ల రానున్న వారం రోజుల్లో దేశవ్యాప్తంగా, అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. సున్నితమైన ప్రాంతాల్లో వరదలు, కొండచరియలు విరిగిపడడం, ఉరుములతో కూడిన గాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

**ఏపీ, తెలంగాణలో విస్తారంగా వర్షాలు**

ఐఎండీ ప్రకారం, ప్రస్తుతం దక్షిణ భారతదేశంలో నైరుతి రుతుపవనాలు చురుకుగా కొనసాగుతున్నాయి. కేరళ, కర్ణాటక, తెలంగాణ, తీరప్రాంత ఆంధ్రప్రదేశ్?, తమిళనాడు, పుదుచ్చేరి, రాయలసీమ ప్రాంతాల్లో రానున్న వారం రోజుల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయి. కేరళ, కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తాయి. తెలంగాణ, రాయలసీమలో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.

**మత్స్యకారులకు హై అలర్ట్**

బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో గంటకు 45-55 కి.మీ వేగంతో, గరిష్ఠంగా 65 కి.మీ వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. అందువల్ల గుజరాత్, కొంకణ్, గోవా, కర్ణాటక, కేరళ, లక్షద్వీప్, ఒడిశా, బంగాల్,

ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాల మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని ఐఎండీ హెచ్చరించింది. తీరప్రాంత ప్రజలు అధికారుల హెచ్చరికలను నిరంతరం గమనిస్తూ అప్రమత్తం గా ఉండాలని అధికారులు కోరారు. ఈ వర్షాలు ఎండ వేడి నుంచి ఉపశమనం కలిగించి వ్యవసాయ పనులకు ఊతం ఇచ్చినప్పటికీ, సున్నితమైన ప్రాంతాల్లో వరదలు, ప్రకృతి విపత్తులకు దారితీసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.

# ఉగ్రవాద నిర్మూలనకు ప్రపంచ దేశాలు సహకరించాలి

సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌పై భారత్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ఉగ్రవాద కార్యకలాపాలకు శాశ్వతంగా మద్దతు నిలిపివేసే వరకు సింధు జలాల ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని భారత్ పునరుద్ఘాటించింది. అదే సమయంలో అఫ్గానిస్థాన్‌పై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడుల్ని కూడా తీవ్రంగా ఖండించింది. ఆ దాడుల్లో మహిళలు, చిన్నారులు సహా అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆందోళనకరం అని పేర్కొంది. దిల్లీలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ విషయాల్ని వెల్లడించారు. సింధు జలాల ఒప్పందంపై భారత వైఖరిలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు.

'పాకిస్థాన్ నిరంతరం సరిహద్దు దాటి ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోంది. అందుకే సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసింది. పాకిస్థాన్ నమ్మదగిన రీతిలో, శాశ్వతంగా ఉగ్రవాదానికి మద్దతు పూర్తిగా విరమించుకోవాలి. అప్పటి వరకు మా వైఖరిలో ఎలాంటి మార్పు ఉండదు' అని జైస్వాల్ తెలిపారు. ఇటీవల భారత్-జపాన్ ప్రధానుల సమావేశంలో కూడా ఉగ్రవాదంపై ఇరు దేశాలు ఒకే స్వరంతో స్పందించిన

విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ, జపాన్ ప్రధాని సనాయే తకైచి సమావేశం అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో పాకిస్థాన్ నుంచి పుట్టుకొస్తున్న సరిహద్దు ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించారు. ఆ ప్రకటనలో ఐక్యరాజ్యసమితి నిషేధిత ఉగ్రసంస్థలైన లష్కరే తోయిబా (ఎల్ఈటీ), జైషే మహ్మద్ (జీఈఎమ్), అల్ ఖైదా, ఐసిస్ వంటి సంస్థలపై ప్రపంచ దేశాలు సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే స్థావరాల్ని పూర్తిగా నిర్మూలించడం, ఉగ్రవాదానికి నిధులు సమకూర్చే వ్యవస్థల్ని ధ్వంసం చేయడం, సరిహద్దుల మీదుగా ఉగ్రవాదుల రాకపోకల్ని పూర్తిగా అడ్డుకోవాలని భారత్- జపాన్ పేర్కొన్నాయి.

## విజయవాడలో గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో పవన్ కల్యాణ్ భేటీ

- మొదటి పేజి తరువాయి

క్రైమ్ ఐజీ ఆకే రవికృష్ణతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈగల్ విభాగానికి సంబంధించిన వార్షిక నివేదికను ఐజీ, పవన్‌కు అందజేశారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, సాధించిన ఫలితాలను నివేదికలో పొందుపరిచారు. అలాగే, సోషల్ మీడియాలో జరుగుతున్న వేధింపులు, ట్రోలింగ్, ముఖ్యంగా మహిళలను లక్ష్యంగా చేసుకుని అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై సైబర్ క్రైమ్ విభాగం తీసుకుంటున్న కఠిన చర్యల గురించి పవన్ కల్యాణ్‌కు వివరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది.

## రైతు భరోసా నిధుల విడుదలలో మరోసారి రేవంత్ ప్రభుత్వం రికార్డు

-మొదటిపేజీ తరువాయి

ఈ విడతలో 4.41 లక్షల మంది రైతులు రైతుభరోసా సాయాన్ని పొందారని మంత్రి తెలిపారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ఇప్పటికే మొదటి మూడు విడతలలో 4 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులకు నిధులు విడుదల చేయగా, ఈ రోజు 4 నుండి 5 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులందరికీ రైతుభరోసా సాయం అందించమన్నారు. ఇప్పటివరకు రైతుభరోసా పథకం కింద మొత్తం 65.76 లక్షల మంది రైతుల ఖాతాలకు రూ.5402.37 కోట్ల సహాయాన్ని ప్రభుత్వం విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు.

## సందిగ్ధంలో అన్నదాతలు

-మొదటిపేజీ తరువాయి

వానాకాలం సాగు సందిగ్ధంలో పడింది. కనీసం పది శాతం వరకు కూడా విత్తనాలు పడలేదు. జలాశయాల్లో నీటినిల్వలు సరిపడా లేకపోవడంతో వరిసాగుకు నీరందే పరిస్థితి లేదు. బావులు, బోరుబావుల్లో నీరు అంతంత మాత్రమే ఉండటంతో పంటలు వేయాలా వద్దా అని అన్నదాతలు సందిగ్ధంలో ఉన్నారు. ఇప్పటికే వరినార్లు పోసి, పత్తి విత్తనాలు నాటినా వర్షాలు లేక ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. "ప్రభుత్వం సన్నరకాల ధాన్యాలు సాగు చేయాలని, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని చెబుతున్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో సాధ్యం కావట్లేదు. అధికారులు సన్నాలు వేయమని చెప్పారు. ఇప్పటికే సమయం అయిపోయింది. ఇప్పుడు విత్తనాలు నాటితే పంటపై ప్రభావం పడుతుంది. వర్షాభావ పరిస్థితుల వల్ల నీరు కూడా లేవు. వరి బదులుగా ప్రత్యామ్నాయ పంటలకు మళ్లాలని అధికారులు చెబుతున్నారు. వర్షాలు ఎక్కువైనట్లయితే ప్రత్యామ్నాయ పంటలకు అనుకూలంగా ఉండదు. సన్నవడ్లపై రూ.500 అదనంగా ఇస్తామని చెబుతున్నారు. అవి మాకు ఎంతమాత్రం గిట్టుబాటు కావడం లేదు. ఈ సన్నరకాల్లో 15 క్వింటాళ్ల కంటే అధిక దిగుబడి రావట్లేదు"

**అరుతడి పంటలే మేలు**

వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ఆరుతడి పంటలు వేయాలని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నా రైతుల్లో స్పందన లేదు. వరిసాగుచేసిన భూముల్లో ముఖ్యంగా నల్లరేగడి నేలలో ఇతర పంటల సాగుకు యోగ్యంకాదని రైతులు చెబుతున్నారు. సన్నరకాల వరి పండించేందుకు కర్షకులు మొగ్గు చూపుతున్నారు. వరి తర్వాత అధికంగా పత్తిని రైతులు సాగుచేసేవారు. రెండు లక్షల సాధారణ సాగు విస్తీర్ణానికి ప్రస్తుతం లక్షఎకరాల్లో వేశారు. భవిష్యత్‌లో వర్షభావ పరిస్థితులు తీవ్రమైతే రైతులు నష్టపోయే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. "వర్షాభావ పరిస్థితుల వల్ల వరి పంటకు బదులుగా పప్పుదినులు, జొన్న, రాగి, సజ్జ లాంటి పంటలు సాగు చేయాల్సిందిగా రైతులకు సూచించాం. ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న డబ్ల్యూజీఎల్44, కేఎన్ఎం 7715, తెలంగాణ సోనా లాంటి విత్తనాలను అందుబాటులో ఉంచడం జరిగింది. నారు పోసుకునే రైతులు ముఖ్యంగా స్వల్పకాలిక సన్నరకాల వరి విత్తనాలను మాత్రమే సాగు చేయాలని సూచిస్తున్నాం" స్వల్పకాలిక పంటలపై రైతులకు అవగాహన : స్వల్పకాలిక, ఆరుతడి పంటలపై రైతువేదికల ద్వారా అన్నదాతలకు అవగాహన కల్పిస్తున్నామని అధికారులు వివరించారు. ప్రభుత్వం సూచించినట్లుగా ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గుచూపితేనే ఎల్‌నినో ప్రభావం, నష్టాల నుంచి బయటపడే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

# అంబాజీపేట గృహ నిర్మాణ కార్యాలయం పై పడిన నిద్ర గన్నేరు చెట్టు.....



**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 3:** అంబాజీపేట శివారు కొర్లపాటి వారిపాలెం లో ఉన్న హౌసింగ్ కార్యాలయంపై శుక్రవారం ఉదయం నిద్ర గన్నేరు చెట్టు విరిగి భారీ కొమ్మలు కార్యాలయంపై పడ్డాయి.. ఉదయం సమయం కావడంతో కార్యాలయంలో ఎవరు లేరు. దీంతో ప్రమాదం తప్పింది. అయితే భారీ కొమ్మలు కార్యాలయం చుట్టూ పడ్డాయి.

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

## బీఎల్‌ఏలతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సమీక్ష



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 3:** ఓటు హక్కు వజ్రాయుధం. దాన్ని వినియోగించుకోవడానికి ఉన్నది కేవలం 10 రోజులే! ఈ నిజాన్ని గుర్తుచేస్తూ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ బీఎల్‌ఏలకు హైఅలర్ట్ జారీ చేశారు. రావులమ్మ నగర్‌లో శుక్రవారం జరిగిన ఎస్ఐఆర్ పై బీఎల్ఈల సమీక్ష సమావేశం ఒక్కసారిగా హీటెక్కింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జూలై 14తో ఓటు నమోదు ప్రక్రియ క్లోజ్. క్యాలెండర్‌లో ఎర్ర సిరాతో మార్క్ చేసుకోండి. ఆ తర్వాత బాధపడి లాభం లేదు. “ఇక మీదట బీఎల్‌ఏ అంటే బూత్ లెవల్ యాక్టివిస్ట్. ప్రతి ఇంటి తలుపు తట్టండి. మిగిలిపోయిన ఒక్క ఓటరు కూడా ఉండొద్దు. ఇదే మీ అసలు టెస్ట్.” “మీ ఓటు – మీ ఫ్యూచర్. బీఎల్‌ఏలు మీ ఇంటికి వచ్చినప్పుడు సహకరించండి. 5 నిమిషాలు కేటాయిస్తే 5 ఏళ్ల భవిష్యత్తు మీ చేతుల్లోనే. ఓటు లేకపోతే అభివృద్ధిని అడిగే హక్కూ ఉండదు.” “ఓటరు లిస్టులో పేరు లేదా? అంటే మీరు ఈ దేశ పౌరులే కాదు. ప్రజాస్వామ్యంలో మీ ఉనికే ప్రశ్నార్థకం. ఇది లాస్ట్ ఛాన్స్. 10 రోజులు.. లెక్కపెట్టుకోండి. ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించుకోండి ఎమ్మెల్యే జ్యోతులు నెహ్రూ పిలుపునిచ్చారు. ఈ సమీక్షలో ఎస్వీఎస్ అప్పలరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, జగ్గంపేట సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, క్లీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ గెద్దాడ సత్యవేణి, బీఎల్‌ఏలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు నియోజకవర్గం పీజీఆర్ఎస్ కు 68 అర్జీలు.




✷ ప్రత్తిపాడు పీజీఆర్ఎస్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్. ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్. -ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభరాజా

**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, జూలై 3:**రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్రత్తిపాడు ఎంపీడీఓ కార్యాలయంలో వరుసగా నాలుగో శు క్రవారం నియోజకవర్గ పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రియ, ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రత్యక అధికారి ఏ.శ్రీనివాసరావు, పెద్దాపురం ఆర్డీవో పి.కృష్ణారావు, తదితరులు కలిసి హాజరైయ్యారు.ప్రత్తిపాడు నియోజకవర్గం నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి నేరుగా అర్జీలు, దరఖాస్తులను స్వీకరించారు. పింఛన్లు, ఇళ్ల స్థలాల మంజూరు, సధరం సర్టిఫికెట్, భూ రికార్డులు ఆన్ లైన్ లో నమోదు, రీ సర్వే, పంట నష్టం, సీసీ రోడ్లు, డ్రైన్స్, మురుగు కాలువలు, పారిశుద్ధ్యం, స్మశాన వాటికల్లో షెడ్ ఏర్పాటు, విద్యుత్తు వంటి అంశాలపై మొత్తం 68 అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు సూచిస్తూ నిర్దిష్ట సమయంలోపు తగిన పరిష్కారాల అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా గత మూడు వారాలలో నమోదైన అర్జీలు పరిష్కార పురోగతిని జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉన్న సమస్యలకు అక్కడిక్కడే పరిష్కారించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం “ఒక నెల -- ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు” కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండ జిల్లాలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. గత నాలుగు వారాలుగా ప్రత్తిపాడు నియోజకవర్గ స్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్థానిక సమస్యలను నేరుగా అధికారుల సమక్షంలో తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ అర్జీలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నేడు నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో దాదాపు 68 అర్జీలు స్వీకరించడం జరిగిందని, గత మూడు వారాల్లో సుమారు 305, గత నెలలో మొత్తం 374 అర్జీలు వచ్చినట్టు ఆయన వివరించారు. వీటిలో ప్రధానంగా పెన్షన్లు, భూ సమస్యలకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా ఉన్నాయి. వచ్చిన అన్ని వినతులను రాబోయే 15 రోజుల్లోగా సంబంధిత శాఖాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, బాధితులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెన్షన్ సంబంధిత సమస్యలు గతంలో నిలిచిపోయిన వాటిని తనిఖీ చేసి తిరిగి పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. భూ సమస్యల విషయంలో ప్రధానంగా రీ–సర్వే సమయంలో వచ్చే విస్తీర్ణంలో వ్యత్యాసంపై సమస్యలను పరిష్కరించేందుకు సర్వేయర్లను పంపి, రైతుల సమక్షంలో భూమిని కొలిచి, వాస్తవాలను నిర్ధారించి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు.కార్యక్రమంలో ప్రత్తిపాడు తహసీల్దార్ సూర్య ప్రభ, ఎంపీడిఓ, ఎంవిఆర్ కుమార్ బాబు, ఇతర మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు ఇతర అన్ని శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీ కాన్వాయ్‌తో అమలాపురం చేరిన ఎన్ఆర్ఐ డాక్టర్ డేగల నాగేంద్ర





**రామచంద్రపురం జనసేన ఇన్‌చార్జి పదవికి దరఖాస్తు**

**జనసేన జెండాలతో భారీగా తరలివచ్చిన మద్దతుదారులు**

**కాజులూరు, పెన్ పవర్ జూలై 3:** జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ, పార్టీ పదవుల కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా కాజులూరు మండలం నుంచి ఎన్ఆర్ఐ డాక్టర్ డేగల నాగేంద్ర తన మిత్రబృందం, అనుచరులతో కలిసి భారీ కాన్వాయ్‌తో అమలాపురం చేరుకుని దరఖాస్తు సమర్పించారు.జనసేన పార్టీ జెండాలతో అలంకరించిన వాహనాల కాన్వాయ్‌లో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడంతో అమలాపురం కేంద్రం వద్ద సందడి నెలకొంది. పార్టీ పదవుల కోసం దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసిన కేంద్రానికి చేరుకున్న డాక్టర్ నాగేంద్ర తన దరఖాస్తును అమలాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబుకు అందజేశారు.కాజులూరు మండలం బందనపూడి గ్రామ మాజీ సర్పంచ్ డేగల తిరుమల వేణి సత్యనారాయణ కుమారుడైన డాక్టర్ నాగేంద్ర, రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి పదవికి దరఖాస్తు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ నాగేంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లేందుకు,పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. పార్టీ అధిష్ఠానం తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పిస్తే రామచంద్రపురం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజాసేవకు కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు.అమలాపురంలో నిర్వహించిన ఈ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి అమలాపురం పార్లమెంట్ పరిధి నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి తమ దరఖాస్తులను సమర్పించారు.

# ఇండియన్ క్రిస్టియన్ డే సందర్భంగా విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

**క్రీడా పరికరాల పంపిణీతో పాటు మందుల అందజేత**







**కాజులూరు, పెన్ పవర్ జూలై 3:** ఇండియన్ క్రిస్టియన్ డే సందర్భంగా కాజులూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులకు కంటి, దంత, సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.కృప ఫస్ట్ ఎయిడ్‌కు చెందిన డాక్టర్ జాషువా ఆధ్వర్యంలో కాకినాడకు చెందిన మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ వైద్య బృందం, గొల్లపాలెంలోని శ్రీ డెంటల్ హాస్పిటల్‌కు చెందిన డా. మల్లిక విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు అందించారు.అలాగే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు క్రీడా పరికరాలను పంపిణీ చేసి వారిని ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. సుశీల, పీడీ సునీల్, పాఠశాల కమిటీ చైర్మన్ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో కాజులూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు షోయెల్, జిల్లా అధ్యక్షుడు రాజ్ కమల్, కార్యదర్శి రత్నబాబు, ఖజాంచి జాకబ్, నాయకులు బిల్లీ గ్రాహం, సైమన్, కరుణాకర్, బర్నబాస్, పాల్, చినరావు, పాల్సన్, వినయ్ కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వైద్య బృందం, ఉపాధ్యాయులు మరియు నిర్వాహకులకు పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## పశుసంవర్ధక శాఖ ఏడి గా డాక్టర్ సత్యనారాయణరావు



**ఆలమూరు, పెన్ పవర్, జూలై 03;**ఆలమూరు పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులుగా డా. బి.వి.వి. సత్యనారాయణరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రామచంద్రపురం వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల నుంచి ఆయన అలమూరుకు అసిస్టెంట్ డైరెక్టర్ గా వచ్చారు. ఇక్కడ సహాయ సంచాలకులుగా విధులు నిర్వహిస్తున్న డా. ఎల్ అనిత డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి పొంది అమలాపురం వెళ్ళారు. పశుపోషకులకు అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తానని సత్యనారాయణరావు అన్నారు.

# బీఎల్‌ఏలతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సమీక్ష



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 3:** ఓటు హక్కు వజ్రాయుధం. దాన్ని వినియోగించుకోవడానికి ఉన్నది కేవలం 10 రోజులే! ఈ నిజాన్ని గుర్తుచేస్తూ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ బీఎల్‌ఏలకు హైఅలర్ట్ జారీ చేశారు. రావులమ్మ నగర్‌లో శుక్రవారం జరిగిన ఎస్ఐఆర్ పై బీఎల్ఈల సమీక్ష సమావేశం ఒక్కసారిగా హీటెక్కింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జూలై 14తో ఓటు నమోదు ప్రక్రియ క్లోజ్. క్యాలెండర్‌లో ఎర్ర సిరాతో మార్క్ చేసుకోండి. ఆ తర్వాత బాధపడి లాభం లేదు. “ఇక మీదట బీఎల్‌ఏ అంటే బూత్ లెవల్ యాక్టివిస్ట్. ప్రతి ఇంటి తలుపు తట్టండి. మిగిలిపోయిన ఒక్క ఓటరు కూడా ఉండొద్దు. ఇదే మీ అసలు టెస్ట్.” “మీ ఓటు – మీ ఫ్యూచర్. బీఎల్‌ఏలు మీ ఇంటికి వచ్చినప్పుడు సహకరించండి. 5 నిమిషాలు కేటాయిస్తే 5 ఏళ్ల భవిష్యత్తు మీ చేతుల్లోనే. ఓటు లేకపోతే అభివృద్ధిని అడిగే హక్కూ ఉండదు.” “ఓటరు లిస్టులో పేరు లేదా? అంటే మీరు ఈ దేశ పౌరులే కాదు. ప్రజాస్వామ్యంలో మీ ఉనికే ప్రశ్నార్థకం. ఇది లాస్ట్ ఛాన్స్. 10 రోజులు.. లెక్కపెట్టుకోండి. ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించుకోండి ఎమ్మెల్యే జ్యోతులు నెహ్రూ పిలుపునిచ్చారు. ఈ సమీక్షలో ఎస్వీఎస్ అప్పలరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, జగ్గంపేట సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, క్లీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ గెద్దాడ సత్యవేణి, బీఎల్‌ఏలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ: ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**పెన్ పవర్ రావులపాలెం జూలై 3:**రావులపాలెం మండలం పొడగట్లపల్లిలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రైతులకు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల భూములపై యాజమాన్య హక్కులను స్పష్టంగా గుర్తించే ఉద్దేశంతో ప్రభుత్వ రాజముద్రతో పాస్‌పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు
గత ప్రభుత్వ హయాంలో భూముల రక్షణ, రీసర్వే, ల్యాండ్ టైటిలింగ్ చట్టం కారణంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. ఎన్నికల హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామని చెప్పారు.
రీసర్వేలో ఏర్పడిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, పట్టాదారు పాస్‌పుస్తకాలలో తప్పులు ఉంటే వాటిని సరిదిద్దేందుకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అధికారాలను ఆర్డీవోలు, తహసీల్దార్లకు అప్పగించడం ద్వారా రైతులకు స్థానికంగానే పరిష్కారం లభించేలా చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం

- పర్యావరణాన్ని కాపాడుకుందాం: డా. అడ్డాల



**కాజులూరు, పెన్ పవర్,జూలై 3:** అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ సత్య దంత వైద్యశాలలో శుక్రవారం బట్ట సంచుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా. అడ్డాల మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 3న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. 2009లో 'జీరో వేస్ట్ యూరప్' సంస్థ ఒక్కసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ బ్యాగుల వాడకాన్ని తగ్గించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్లాస్టిక్ బ్యాగుల వల్ల పర్యావరణం, జంతువులు, మానవ ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతోందని చెప్పారు. ఒక ప్లాస్టిక్ బ్యాగ్ పూర్తిగా భూమిలో కలిసిపోవడానికి 100 నుంచి 500 సంవత్సరాలు పడుతుందని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు నదులు, చెరువులు, సముద్రాల్లో చేరి నీటిని కలుషితం చేయడమే కాకుండా, వాటిని ఆహారంగా భావించి తినడం వల్ల ప్రతి సంవత్సరం లక్షలాది ఆవులు, వీధి జంతువులు, సముద్ర జీవులు ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణాల్లో ప్లాస్టిక్ సంచులు డ్రైనేజీ వ్యవస్థలో ఇరుక్కుపోవడం వల్ల వర్షాకాలంలో నీరు నిలిచి వరదలు సంభవించే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ దుకాణాలకు వెళ్లేటప్పుడు బట్ట సంచులు లేదా జనపనార సంచులను వెంట తీసుకెళ్లాలని సూచించారు. అలాగే కుటుంబ సభ్యులు, స్నేహితులకు ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను వివరించి, పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాల వినియోగాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డా. సాయి కార్తీక్, డా. దీప్తి, భవానీతో పాటు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

## ఇండియన్ క్రిస్టియన్ డే సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ



**గండేపల్లి,పెన్ పవర్,జులై,03**
క్రీస్తు బోధనలు సిద్ధాంతాలే ఆదర్శంగా సమాజానికి మంచి బోధించడం, పేదలకు సేవ చేయటం క్రైస్తవుల ముఖ్య ధ్యేయమని మండల యునైటెడ్ గాస్పెల్ ఫెలోషిప్ మండల అధ్యక్షుడు గంధం సాల్మన్ రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ థామస్ ఇతర దేశాల నుంచి భారతదేశానికి వచ్చి క్రైస్తవ బోధనలు చేశారని, సేవ చేస్తూనే ఆయన మృతి చెందారని అన్నారు. ఆయన జ్ఞాపకార్థం ప్రతి ఏటా ఈ ఇండియన్ క్రిస్టియన్ డే సందర్భంగా పాస్టర్ల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గండేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోనూ, జెడ్ రాగంపేట ప్రభుత్వ ఆసుపత్రిలోనూ రోగులకు, వైద్య సిబ్బందికి పండ్లు, రొట్టెలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు సమర్పణ, సాల్మన్ రాజు, ఆర్ సాల్మన్ రాజు, ఇస్సాకు, దైవ ఆశీర్వాదం, తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ మహమ్మారిని తరిమికొట్టాలి.



- ప్రత్తిపాడు ఎమ్మెల్యే ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.
- వైద్యాధికారులకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచన

**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, జూలై 3**: డెంగ్యూ మహమ్మారిని తరిమికొట్టాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పిలుపునిచ్చారు. డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం ప్రత్తిపాడులోని ఎంపిడీఓ కార్యాలయం వద్ద నిర్వహించిన అవగాహన ర్యాలీని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నేపథ్యంలో వైద్య,ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. నియోజకవర్గంలో ఎవరూ డెంగ్యూ బారిన పడకుండా అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల్లో డెంగ్యూపై విస్తృతంగా అవగాహన కల్పించడంతో పాటు,వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత నిర్ధారణ పరీక్షలు నిర్వహించి సకాలంలో చికిత్స అందించాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జె సీతారామారావు,రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,ఎంపీడీఓ ఎంవిఆర్ కుమార్‌బాబు,డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రశాంతి,ప్రత్తిపాడు సీహెచ్‌సీ వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని,సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు,మాజీ సర్పంచ్ యాళ్ల విశ్వేశ్వరరావు,మాజీ నీటి సంఘం అధ్యక్షుడు చెలంకూరి భాను,రాచపల్లి,పెద్దిపాలెం,శాంతి ఆశ్రమం వైద్యాధికారులు డాక్టర్ గీతా సుధ,డాక్టర్ యశస్వి కొండేపూడి,డాక్టర్ రాంకుమార్, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది,ఎ ఎన్ ఎం లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్లాత్ బ్యాగులు వాడదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం:



### చిన్నారుల అవగాహన ర్యాలీ



**పెన్ పవర్ ఆత్రేయపురం జూలై 3:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని ప్రధాన ఫౌండేషన్ పాఠశాలలో ప్రపంచ ప్లాస్టిక్ బ్యాగుల రహిత దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పాఠశాలలో 1, 2వ తరగతులు చదువుతున్న చిన్నారులు ప్లాస్టిక్ సంచులకు బదులుగా క్లాత్ బ్యాగులు వినియోగించాలని ప్రజలకు సందేశం అందించారు. అలాగే అల్లూరి సీతారామరాజు జయంతి, స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా వారి వేషధారణలో గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించి, "ప్లాస్టిక్ బ్యాగులు వద్దు.. క్లాత్ బ్యాగులు ముద్దు" అంటూ నినాదాలు చేశారు.
ప్రధానోపాధ్యాయుడు చింతా శ్యామ్ కుమార్ పర్యవేక్షణలో చిన్నారులు ప్రజలకు క్లాత్ బ్యాగులను పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


## పీఎం కిసాన్ గ్రీవెన్స్ కు విశేష స్పందన



**గండేపల్లి, పెన్ పవర్,జులై, 03** :గండేపల్లి మండల తాళ్లూరు వ్యవసాయదారుల ఉత్పత్తిదారుల కంపెనీ కేంద్రం వద్ద నిర్వహించిన పీఎం కిసాన్ గ్రీవెన్స్ కార్యక్రమానికి రైతుల నుండి విశేష స్పందన లభించింది.కాకినాడ జిల్లా నలుమూలల నుండి సుమారు 134 మంది రైతులు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు.
రైతులకు ఎదురవుతున్న పలు సాంకేతిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ శిబిరాన్ని నిర్వహించారు.పీఎం కిసాన్ నిధులు అందక ఇబ్బంది పడుతున్న రైతులకు, కేవైసీ పెండింగ్, ఆధార్‌తో భూమి లింక్ చేయడం,మరియు బ్యాంక్ ఖాతాకు ఎన్‌పీసీఐ లింక్ వంటి సమస్యలను ఎఫ్ పి ఓ ప్రతినిధులు ఉచితంగా పూర్తి చేశారు. దీనిద్వారా అర్హులైన రైతులకు పీఎం కిసాన్ డబ్బులు నేరుగా జమ అయ్యేలా తగిన చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా రైతులకు మరో చేదోడుగా ఉండేందుకు ఉచితంగా కందుల విత్తనాలను కూడా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వీరస్వామి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శులు యన్నం నాగేంద్ర మణికంఠ, ఎఫ్ పిఓ డైరెక్టర్ కమ్ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కోలా కుమారస్వామి హాజరై రైతులకు సేవలందించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించి, కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా వారికి అందేలా చూడటమే దీని ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ సదవకాశాన్ని వినియోగించుకున్న రైతులకు,కార్యక్రమ విజయవంతానికి సహకరించిన సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ముద్రగడ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలి.





- శ్రీ వనదుర్గాదేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు.
- అమ్మవారికి 1116 కొబ్బరికాయలు కొట్టిన ముద్రగడ అభిమానులు.

**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 2:** హైదరాబాద్ సింధు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి,రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మండల కేంద్రమైన కిర్లంపూడి నుండి రాజు పాలెం వెళ్లే దారిలో వేంచేసియున్న శ్రీ వనదుర్గా దేవి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి 1116 కొబ్బరికాయలు కొట్టి తమ అభిమాన నాయకుడు ప్రజల మనిషి ముద్రగడ సంపూర్ణ ఆరోగ్యంతో కిర్లంపూడి తిరిగి రావాలని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు, ప్రజల మనిషి,హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుచున్న ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో రావడమే కాకుండా, ప్రజలకు సేవ చేసేందుకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని శ్రీ వనదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి అమ్మవారిని కోరి ప్రార్థించడం జరిగిందన్నారు. ముద్రగడ తనయుడు, ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు తన తండ్రి ముద్రగడకు దగ్గరుండి వైద్య సేవలు అందిస్తున్నారని నాగబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,పెంటకోట శ్రీరాములు, పాలిక శ్రీను, శరకణం గణపతి, ముద్రగడ పెదకాపు, చిక్కాల చిన్న,పెంటకోట సత్తిబాబు, తోపాటు, తూము చినబాబు, ఆడారి బాబ్జి, వెలగా రమణ,పవర కిట్టబాబు, బొడ్డేటి గణపతి, సంగన వెంకటేశ్వరరావు,శరకణం తాతాజీ,నైదాన బాబ్జి,దాడి పెదబుజ్జి,మళ్ల నాగు,శరకణం పెదకాపు,పీలా రమణ బిళ్ళకుర్తి శివాజీ,ముద్రగడ అభిమానులు,ఆలయ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

# ధర్మవరం రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**కాకినాడ/ప్రత్తిపాడు, పెన్ పవర్ జూలై 3:** ప్రత్తిపాడు మండలం ధర్మవరం రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తనాల నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం రైతులతో ముఖాముఖి మాట్లాడిన జిల్లా కలెక్టర్, రైతు సేవా కేంద్రం ద్వారా అందుతున్న సేవలపై ఆరా తీశారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులందరికీ నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎరువులు, విత్తనాల పంపిణీలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.విత్తనాలు, ఎరువుల నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని, ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా అవసరమైన విత్తనాలను సకాలంలో అందించేలా క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని విత్తనాల కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు.ఈ తనిఖీలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ. వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## శ్రీ వన దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో చండీ హోమం



**అన్నవరం పెన్ పవర్ జులై 3**
కాకినాడ జిల్లా, శంఖవరం మండలం, అన్నవరం, ప్రముఖ పుణ్యక్షేత్రమైన, శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి ,దేవస్థానం ఆధ్వర్యంలో, క్షేత్ర పాలకురాలిగా విరాజిల్లుతున్న, శ్రీ వన దుర్గ అమ్మవారి ఆలయంలో, శుక్రవారం సందర్భంగా ,ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు ,శ్రీ వనదుర్గ అమ్మవారిని ,వివిధ రకముల పుష్పములతో అలంకరించి ,ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం వేద పండితులు ,వ్రత పురోహితులు, అమ్మవారికి, శ్రీ సూక్తం, పురుష సూక్తం, మూల మంత్రములు, నవగ్రహ అర్చన నిర్వహించి, 11 గంటలకు ,పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించిన భక్తులకు, వేద పండితులు ,వేద ఆశీర్వచనం గావించి గా, ఆలయ అర్చకులు, తీర్థ, ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు,, ఆలయ ప్రధాన అర్చకులు , అర్చకులు , వ్రత పురోహితులు, , దేవస్థానం అధికారులు, భక్తులు, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ద్రాక్షారామం అగ్నిబాధితులకు అండగా డాక్టర్ కాద వెంకటరమణ



### మంత్రి సుభాష్‌కు రూ.2 లక్షల విరాళం చెక్కు అందజేత

**రామచంద్రపురం, పెన్ పవర్,జూలై 3:** ద్రాక్షారామం మార్కెట్‌లో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధిత వ్యాపారులను ఆదుకునేందుకు ప్రముఖ వైద్యుడు, సత్య స్కాన్స్ అండ్ డయాగ్నస్టిక్స్ అధినేత డాక్టర్ కాద వెంకటరమణ ముందుకొచ్చారు. బాధితుల సహాయార్థం రూ.2 లక్షల విరాళం చెక్కును రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు శు క్రవారం అందజేశారు.ద్రాక్షారామం మార్కెట్ అగ్నిప్రమాద బాధితుల కోసం మంత్రి వాసంశెట్టి సుభాష్ ఇప్పటికే వ్యక్తిగతంగా రూ.20 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించడంతో పాటు, దాతలు కూడా తమ వంతు సహాయం అందించాలని పిలుపునిచ్చారు. ఈ పిలుపునకు స్పందించిన డాక్టర్ కాద వెంకటరమణ సామాజిక బాధ్యతగా రూ.2 లక్షల విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న బాధితులను ఆదుకునేందుకు ముందుకు వస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజం పట్ల బాధ్యతతో స్పందించి విరాళం అందించిన డాక్టర్ కాద వెంకటరమణను అభినందించారు.అగ్నిప్రమాద బాధితుల పునరావాసం కోసం మంత్రి సుభాష్ ప్రత్యేక చొరవతో మార్కెట్‌లో నూతన షెడ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం, దాతలు కలిసి చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ నాయకుడు దంగేటి గౌరీశంకర్ పాల్గొన్నారు.

## ఈ నెల 14 వ తారీకు ప్రతీ ఒక్కరూ ఓటు పరిశీలన పత్రాలు అందచేయాలి



**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 3:**ప్రతీ ఒక్కరూ భాద్యతగా ఓట్లు వెరిఫికేషన్ లో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్ లు ప్రతి ఇంటికి వచ్చి అప్లికేషన్లు అందచేసి యున్నారు. వాటిని ప్రతి ఒక్కరూ ఓటరు కలర్ ఫోటో అతికించి బూత్ లెవెల్ ఆఫీసర్ కి ఈ నెల 14 తేదీ నాటికి అందచేయాలని బిసి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బొంతు పెదబాబు సూచించారు. అలా ఇవ్వని యెడల వచ్చే ఎన్నికల ఓటర్ లిస్ట్ లో మన ఓటు లేకపోవడంతో ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉందని తెలియజేసారు. ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా భాద్యతగా ఉండాలని సూచించారు.

## ఆదర్శంగా పర్యావన మిత్రుడు గంగాధర్ బర్త్ డే వేడుకలు





**గండేపల్లి, పెన్ పవర్, జూలై,03**
గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ క్యాషియర్ , శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు,జాతీయ పర్యావరణ మిత్ర తోటకూర గంగాధర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అలాగే శుక్రవారం అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని సందర్భంగా ప్లాస్టిక్ సంచులను వాడారాదనీ ప్రజలలో అవగాహన కల్గిస్తూ క్లాత్ బ్యాగ్ లను వాడాలని కోరుతూ క్లాత్ బ్యాగ్ లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి వాటిల్లుతున్న నష్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిని, జలాలను కలుషితం చేయకుండా కాపాడటం కోసం అందరూ ప్లాస్టిక్ వాడటం మనాలి అని ఒక ప్లాస్టిక్ సంచి పూర్తిగా విచ్ఛిన్నం కావడానికి 400 నుండి 1,000 సంవత్సరాల సమయం పడుతుంది. ప్లాస్టిక్ ముక్కలుగా విడిపోయి నేలను, నీటిని కలుషితం చేస్తుందని, జీవులకు ముప్పు సముద్రంలో కలిసే ప్లాస్టిక్ వ్యర్థాలను తిని తాబేళ్లు, చేపలు వంటి వన్యప్రాణులు మృత్యువాత పడుతున్నాయి. కావున ప్లాస్టిక్ క్యారీ బ్యాగులకు బదులుగా గుడ్డ సంచులు , జనపనార సంచులు మరియు కాగితపు సంచులు ఉపయోగించాలని గంగాధర్ సూచించారు. ఈ కార్యక్రమాలలో సమితి కార్యదర్శి వింజమూరి విశ్వనాధ్,నువ్వుల బాబ్జి, కమ్మిల వెంకటేశ్వరావు, ఆచంట సత్యనారాయణ, టి వి వి, తెలుగుంట్ల నరసింహారావు, టి. సాంబ శివరావు, టి.సూర్యప్రభాకర్,సాయి వంశీ టి. లక్ష్మి, నువ్వుల శేషవేణి, వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల బుకింగ్‌పై వస్తున్న అపోహలను నమ్మవద్ద

- జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్
- జిల్లాలో ఖరీఫ్‌కు తగినంత యూరియా నిల్వలు
- రైతులు లైన్లలో నిలబడాల్సిన అవసరం లేదు



**కాకినాడ/ప్రత్తిపాడు, పెన్ పవర్,జూలై 3:** ఎరువుల పంపిణీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'నేషనల్ ఫార్మర్ ఫెర్టిలైజర్' యాప్‌పై వస్తున్న అపోహలను రైతులు నమ్మవద్దని, జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు.శుక్రవారం ప్రత్తిపాడు మండలంలోని యూరియా గోదామును అసిస్టెంట్ కలెక్టర్ ప్రియ, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. అనంతరం స్థానిక రైతులతో సమావేశమై రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన 'నేషనల్ ఫార్మర్ ఫెర్టిలైజర్' యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తమ మొబైల్ ఫోన్‌లోనే ఒక్క క్లిక్‌తో ఎరువులు బుక్ చేసుకునే సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ఇకపై ఎరువుల కోసం గంటల తరబడి లైన్లలో నిలబడాల్సిన అవసరం లేదని తెలిపారు. రైతులు యాప్‌లో ఎరువులు బుక్ చేసుకుని, అందులో వచ్చే క్యూ ఆర్ కోడ్‌ను చూపించి తమకు నచ్చిన డీలర్ లేదా రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్కే) వద్ద ఎరువులు పొందవచ్చని వివరించారు.ఈ విధానం వల్ల రైతులకు సమయం ఆదా కావడంతో పాటు, ఎక్కడ ఏ ఎరువులు అందుబాటులో ఉన్నాయో సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎరువుల పంపిణీపై తప్పుడు ప్రచారాలు, అపోహలను నమ్మవద్దని రైతులకు సూచించారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన మేర యూరియా నిల్వలు సిద్ధంగా ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో పెద్దాపురం ఆర్డీవో పి. కృష్ణమూర్తి, ప్రత్తిపాడు ఎంపీడీవో కుమార్ బాబు, మండల వ్యవసాయ అధికారి జోక అమృత, మండల విస్తీర్ణ అధికారి అర్జున్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఏమి తినాలి.. ఎలా తినాలి' అంశంపై ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం







**మనం తినే ఆహారమే మన ఆరోగ్యాన్ని, జీవన విధానాన్ని నిర్ణయిస్తుంది**

**డాక్టర్ అడ్డాల, డాక్టర్ శ్రీమన్నారాయణ**

**కాకినాడ, పెన్ పవర్,జూలై 3:** స్థానిక లక్ష్మీనారాయణ నగర్‌లోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు "ఏమి తినాలి.. ఎలా తినాలి" అనే అంశంపై ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా. బి.ఇ.వి.ఎల్.ఎన్. నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై నిపుణులు అవగాహన కల్పించారు.హైదరాబాద్ యశోద ఆసుపత్రికి చెందిన గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ వై. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ, "ఏమి తినాలి" అనే దానితో పాటు "ఎలా తినాలి" అనేదీ ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమని అన్నారు. శరీరానికి అవసరమైన పోషకాలు అందాలంటే దంపుడు బియ్యం, జొన్నలు, రాగులు, సజ్జలు, కొర్రలు వంటి పీచు అధికంగా ఉండే ధాన్యాలను తీసుకోవాలని సూచించారు.సీజన్‌కు అనుగుణంగా లభించే తాజా కూరగాయలు, ఆకుకూరలను ప్రతిరోజూ ఆహారంలో భాగం చేసుకోవాలని, కందిపప్పు, పెసరపప్పు, శనగలు, మినుములు లేదా మొలకెత్తిన గింజలు తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన ప్రోటీన్లు అందుతాయని తెలిపారు. రోజుకు కనీసం ఒక తాజా పండుతో పాటు పాలు, పెరుగు, మజ్జిగ, నెయ్యి, డ్రై ఫ్రూట్స్ తీసుకోవాలని సూచించారు.మైదా, తెల్ల చక్కెర వంటి పదార్థాలు శరీరానికి పోషకాలు అందించవని, అవి ఊబకాయం, మధుమేహం వంటి సమస్యలకు దారితీస్తాయని హెచ్చరించారు. చిప్స్, ప్యాకెట్ ఫుడ్స్, సాఫ్ట్ డ్రింక్స్, అధిక నూనెలో వేయించిన ఆహారాలు, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. వంటల్లో ఉప్పు, కారం, నూనె పరిమితంగా వాడాలని, రోజుకు 3 నుంచి 4 లీటర్ల నీరు తాగాలని, ఇంట్లో తయారుచేసిన తాజా ఆహారానికే ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు.దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ భోజనం చేసేటప్పుడు టీవీ చూడటం, మొబైల్ ఫోన్ వినియోగించడం లేదా ఆందోళనతో ఉండటం మంచిది కాదన్నారు. ఆహారాన్ని నెమ్మదిగా బాగా నమిలి తినడం వల్ల లాలాజలంతో కలసి జీర్ణక్రియ సులభతరం అవుతుందని వివరించారు. సుఖాసనంలో కూర్చొని భోజనం చేయడం జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుందని తెలిపారు.కడుపులో సగం భాగం ఆహారానికి, పావు భాగం నీటికి, మిగిలిన పావు భాగం గాలి ప్రసరణకు ఖాళీగా ఉంచాలని సూచించారు. ప్రతిరోజూ ఒకే సమయానికి భోజనం చేసే అలవాటు పెంచుకోవాలని, రాత్రి భోజనాన్ని నిద్రకు కనీసం రెండు గంటల ముందే ముగించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తేజేశ్వరరావు, శివకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హెల్మెట్ వినియోగంపై అవగాహన ర్యాలీ






## రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**కాకినాడ, పెన్ పవర్,జూలై 3**: కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ద్విచక్ర వాహనదారుల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం సామర్లకోట పట్టణంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.పెద్దాపురం డీఎస్పీ ఏ.బి.జి. తిలక్ ఆధ్వర్యంలో సామర్లకోట గడియారం సెంటర్‌లో టూ వీలర్ మెకానిక్స్ సంఘం సహకారంతో హెల్మెట్ అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం సుమారు 100 మంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించి అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు.
ఈ ర్యాలీ గడియారం సెంటర్ నుంచి మెహర్ కాంప్లెక్స్, హనుమాన్ టెంపుల్, సామర్లకోట గ్రౌండ్ సెంటర్, బాలాజీ మార్కెట్ మీదుగా తిరిగి గడియారం సెంటర్ వరకు సాగింది.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు నాణ్యమైన హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవడంతో పాటు రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి ప్రయాణంలో హెల్మెట్ వినియోగాన్ని అలవాటుగా మార్చుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సామర్లకోట ఇన్‌స్పెక్టర్ ఏ.కే. భగవాన్, ఎస్సైలు ఎస్.ఎస్. మూర్తి, రాజా, ట్రాఫిక్ ఎస్సై గరగారావు, పోలీసు సిబ్బంది, టూ వీలర్ మెకానిక్స్ సంఘం అధ్యక్షుడు ఈ. రాము, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల ముసుగులో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు మహిళా దొంగల అరెస్ట్



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 03**: వివిధ జిల్లాల్లో ప్రయాణికుల ముసుగులో దొంగతనాలకు పాల్పడుతున్న అంతరజిల్లా మహిళా దొంగల ముఠాను కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాలతో, పెద్దాపురం డిఎస్పీ తిలక్ పర్యవేక్షణలో శుక్రవారం జగ్గంపేటలో అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి లక్ష రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాథరావు తెలిపారు.
జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల నిరంతర నిఘా, స్థానిక పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ కారణంగా ఈ ఇద్దరు మహిళల కదలికలు అనుమానాస్పదంగా కనిపించాయి. దీంతో శుక్రవారం ఉదయం జగ్గంపేట మండలం రామవరం సెంటర్ వద్ద పోలీసులు తోట హుస్సేన్ బి, గంట మరియమ్మను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై రఘునాథరావు మాట్లాడుతూ ఈ నిందితులు సాధారణ ప్రయాణీకుల మాదిరి బస్సులు, ఆటోల్లో ప్రయాణిస్తూ రద్దీగా ఉండే బస్టాండ్ల వద్ద అమాయక ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతుంటారన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించడం జరిగిందన్నారు. ప్రయాణికులు బస్సులు, ఆటోలలో ప్రయాణించేటప్పుడు తోటి ప్రయాణికుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. విలువైన బంగారు ఆభరణాలను, నగదును బ్యాగులలో పెట్టి నిర్లక్ష్యంగా ఉంచకూడదన్నారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన జగ్గంపేట సీఐ బి.తిరుపతిరావు, ఎస్ ఐ టి.రఘునాథరావు, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.ద

## సౌత్ కోస్ట్ రైల్వే ఆఫీస్ సూపర్డెంట్ గా అంతర్జాతీయ క్రీడా కారుడు కర్రి శ్రీనివాసరావు.

- క్రీడా కోటాలో ఉద్యోగం ఆపై అనేక పదోన్నతులు ఆయనకే సొంతం.



**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 3**:విశాఖపట్నం వేదికగా నూతనంగా ఏర్పడిన సౌత్ కోస్ట్ రైల్వే కి కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామానికి చెందిన అంతర్జాతీయ ఖో ఖో కీరాకారుడు కర్రి శ్రీనివాసరావు ఆఫీస్ సూపర్డెంట్ గా బాధ్యతలు చేపట్టారు.
శ్రీనివాసరావు క్రీడా కోటాలో ఉద్యోగం సంపాదించి గత 15 సంవత్సరాలు గా సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే బిలాస్పూర్ లో విధులు నిర్వహిస్తున్నారు. నూతనంగా ఏర్పడిన సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఆఫీస్ కి రైల్వే బోర్డ్ ఆదేశాల మేరకు ఆఫీస్ సూపర్డెంట్ గా బదిలీ అయ్యారు.గతంలో శ్రీనివాసరావు క్రీడలు ద్వారానే భారతీయ రైల్వేలో ఉద్యోగం పొందారు.ముఖ్యంగా మన భారత్ దేశంలోనే ఒక క్రీడా కారుడు గా ఖో ఖో లో భారత్ దేశానికి ప్రాతినిత్యం వహించి బంగారం పథకం సాధించారు. మొట్టమొదటి ఖో ఖో వరల్డ్ కప్ లో చీఫ్ రిఫరీగాను, 4వ ఆసియా ఖో ఖో ఛాంపియన్షిప్ లో రిఫరీ గాను నేపాల్ లో జరిగిన 13వ సౌత్ ఏషియన్ గేమ్స్ రిఫరీ గాను,అంతర్జాతీయ కోచింగ్ క్యాంపులకు కోచ్ గా ఇలా అన్ని విభాగాలో అంతర్జాతీయంగా ప్రాతినిథ్యం వహించన మొట్ట మొదటి వ్యక్తి శ్రీనివాసరావు.అటువంటి వ్యక్తి మన గ్రామ వాసి అవ్వటం మన కిర్లంపూడి గ్రామానికే గర్వ కారణం అని పలువురు గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.
ప్రతి తల్లిదండ్రుల వారి పిల్లలు ఇతని ఇన్స్పిరేషన్ గా తీసుకోవాలని భవిష్యత్తులో శ్రీనివాసరావులాగా మన గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆశ పడుతున్నారు.అదేవిధంగా శ్రీనివాసరావు భవిష్యత్తులో ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని కోరుతున్నారు.

## డిజిటల్ విధానంలో ఎరువుల పంపిణీపై కలెక్టర్,జేసీల పరిశీలన.

- ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీపై సమీక్ష.





**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, జూలై 3**:ప్రత్తిపాడు మండలం ధర్మవరం రైతు సేవా కేంద్రంలో "ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ యాప్" ద్వారా రైతులకు జరుగుతున్న ఎరువులు పంపిణీ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారిణి జోకా అమృతతో కలిసి కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా మినుములు (వీబీఎన్-10 రకం),కందులు (ఎల్ ఆర్ జీ -105 రకం) విత్తనాలను రైతులకు 100 శాతం రాయితీపై పంపిణీ చేసిన విధానాన్ని ఆయన సమీక్షించారు.అదేవిధంగా ప్రత్తిపాడు రైతు సేవా కేంద్రంలో కూడా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్,ట్రైనీ కలెక్టర్ ప్రియా "ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ యాప్" ద్వారా జరుగుతున్న ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు.పంపిణీ ప్రక్రియ,యాప్ వినియోగం,రైతులకు అందుతున్న సేవలపై అధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది,స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో ఘనంగా అంతర్జాతీయ మోటర్ మెకానిక్ డే.






**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 3:** పట్టణంలో అంతర్జాతీయ మోటర్ మెకానిక్ డే ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ విజయ దుర్గ బైక్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ టూ వీలర్ మోటార్ మెకానిక్ డేను పలు సేవా కార్యక్రమాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ద్విచక్ర వాహన మెకానిక్‌లు భారీ సంఖ్యలో పాల్గొని, పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆసుపత్రికి వైద్య సేవల నిమిత్తం వచ్చిన గర్భిణీ స్త్రీలకు, రోగులకు పళ్ళు, రొట్టెలు, బిస్కెట్లు, ఓ ఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అలాగే స్థానిక దివ్యాంగుల పాఠశాలలోని పిల్లలకు పండ్లు, బిస్కెట్లను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ విజయ దుర్గ బైక్ మెకానిక్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ గాట్లిబ్ డైమ్లెర్ మొట్టమొదటిసారిగా నడిచే మోటార్ సైకిల్‌ను కనిపెట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పొన్నాడ సత్తిబాబు, కార్యదర్శి ద్రాక్షారపు దుర్గబాబు, ఒప్పంగి రాజు, జి. సురేష్ కుమార్, నేకూరి బాబురావు, పాండ్రంకి నాగు, బత్తుల కోటి, మీసాల రాజేష్, చెల్లోజు బ్రహ్మాజీ, వీరవరపు రాజు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కొత్తపేట ఆర్డీవో కార్యాలయంలో అంగన్వాడీ పోస్టుల ఇంటర్వ్యూలు పూర్తి




**కొత్తపేట,పెన్ పవర్,జూలై 3:**
డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని పి.గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలోని పి.గన్నవరం, అంబాజీపేట, అయినవిల్లి మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా శుక్రవారం కొత్తపేట రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ నియామక ప్రక్రియలో మొత్తం 41 పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిలో 2 మినీ అంగన్వాడీ కార్యకర్త పోస్టులు, 39 అంగన్వాడీ సహాయకుల పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు మొత్తం 113 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 109 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.నియామక కమిటీ సభ్యులైన కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి జి.వి.వి. సత్యనారాయణ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి కె. నాగమణి, అమలాపురం సీడీపీవో వై. విజయశ్రీ, పి.గన్నవరం వైద్యాధికారి డా. మంగాదేవి సమక్షంలో ఇంటర్వ్యూలు పారదర్శకంగా నిర్వహించారు.అభ్యర్థుల అర్హతలు, ప్రభుత్వ నిబంధనలు, రిజర్వేషన్ విధానం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల వివరాలను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు త్వరలో ప్రకటించనున్నట్లు వెల్లడించారు.

## ఉపాధి శ్రామికుల సంక్షేమం కోసమే వి బి జి రాంజీ పథకం.

-కిర్లంపూడి మండల బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు.



**కిర్లంపూడి, పెన్ పవన్, జూలై 3:** ఉపాధి శ్రామికుల సంక్షేమం కోసమే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని వి బి జి రాంజీ పథకంగా మార్పు చేయడంతోపాటు,
100 రోజుల పని దినాలను 125 రోజులకు పెంచడంతో పాటు కూలీ రేట్లను కూడా పెంచడం చాలా సంతోషదాయకమని మండల బిజెపి అధ్యక్షుడు శరకణం రాజబాబు అన్నారు. కిర్లంపూడి మండలంలోని పలు గ్రామాల్లో మండల శాఖ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకాన్ని కొబ్బరికాయ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శరకణం రాజబాబు మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బదులుగా వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా జన్ గ్రామీణ్ మిషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. ఈ పథకంలో ఉపాధి దినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడంతో పాటు కూలీ వేతనాలను కూడా పెంచడం జరిగిందన్నారు ఉపాధి శ్రామికుల వేతనం 15 రోజుల్లోనే వారికి అందించే విధంగా రూపొందించిందని పేర్కొన్నారు.ఈ పథకం గ్రామీణ పేదలకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ చెరువుల అభివృద్ధి, నీటి సంరక్షణ, గ్రామీణ మౌలిక వసతుల కల్పన వంటి పనులకు ఈ పథకం ద్వారా అధిక ప్రాధాన్యం కల్పించవచ్చని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఈసరపు శివబాబు, కూటమి నాయకులు , కార్యకర్తలు, స్థానిక ప్రజలు, ఉపాధి శ్రమికులు తదితరులు పాల్గొన్నారు....

## దోమల్ని అరికడదాం డెంగ్యూను తరిమికొడదాం.


-డెంగ్యూ అవగాహనా ర్యాలీలో వైద్యాధికారి రాంబాబు నాయక్ పిలుపు.




**కిర్లంపూడి,పెన్ పవర్, జూలై 3**: దోమల్ని అరికడదాం - డెంగ్యూ మహమ్మారిని తరిమికొడదామని కిర్లంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, బి రాంబాబు నాయక్ పిలుపునిచ్చారు.జూలై 1నుండి 31వరకు డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా కిర్లంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామ ప్రధాన వీధుల్లో ప్రజలకు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు నాయక్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున వర్షపు నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో డెంగ్యూ దోమ వృద్ధి చెందే అవకాశం ఉంటుందని, దీంతో ప్రాణాంతకరమైన డెంగ్యూ జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందన్నారు. ఇంటి ఆవరణలో నీరు నిలవ ఉండే ప్రదేశాలను గుర్తించి, వెంటనే నిల్వ నీటిని తొలగించుకోవాలని సూచించారు. డెంగ్యూ దోమ లార్వా వృద్ధి చెందకుండా చూసుకోవాలని డాక్టర్ రాంబాబు నాయక్ తెలిపారు. ప్రజలు అధిక జ్వరం, చర్మం పై ఎర్రటి మచ్చలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే అప్రమత్తమై స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకుని వైద్యం చేయించుకోవాలని సూచించారు.డెంగ్యూ దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవడం ద్వారానే డెంగ్యూ జ్వరాలను నివారించవచ్చని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్,టి సాయిహేమాంజలి, వైద్య సిబ్బంది, వై కె అన్నపూర్ణ, డి అనంతలక్ష్మి, రమణమూర్తి, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు,ఎం ఎల్ హెచ్ పీ లు,పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఏపీ ఈపీడీసీఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్

**పెన్ పవర్ ఆత్రేయపురం జూలై 3:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వాడపల్లిలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఏపీ ఈపీడీసీఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, విశాఖపట్నం ఎస్పీ కె.ఎన్. రామకృష్ణ ప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు, దేవస్థాన అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద మంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనాలు అందించారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి శేషవస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా కె.ఎన్. రామకృష్ణ ప్రసాద్ స్వామివారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ ప్రాంగణంలో కొద్దిసేపు గడిపి దేవస్థాన విశేషాలను తెలుసుకున్నారు. భక్తులు కూడా ఆయనను కలిసి పలకరించారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ
మరిన్ని వివరాలకు సంప్రదించండి
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ప్రజా దర్బార్.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే వేదిక కావాలి




**ఎమ్మెల్యే బండారు**

**పెన్ పవర్ రావులపాలెం జూలై 3:**ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలు ప్రభుత్వ దృష్టికి చేరాలంటే ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండటం అత్యంత అవసరం. ఆ దిశగా నిర్వహించే ప్రజా దర్బార్‌లు ప్రజలకు తమ సమస్యలను నేరుగా వివరించే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. ఇటువంటి కార్యక్రమాల్లో ప్రజల నుంచి వినతులు స్వీకరించడం, అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి కొన్ని సమస్యలను పరిష్కరించడం అభినందనీయం.అయితే ప్రజా దర్బార్‌ల విజయాన్ని నిర్ణయించేది సభకు వచ్చిన జనసందోహం కాదు.. ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీకి ఎంత వేగంగా, ఎంత పారదర్శకంగా పరిష్కారం లభించిందన్నదే అసలు కొలమానం. ఎన్నోసార్లు ప్రజలు ఒకే సమస్యతో పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రతి వినతిపై నిర్దిష్ట గడువుతో చర్యలు తీసుకోవాలి.ప్రజా దర్బార్‌లో స్వీకరించిన ప్రతి అర్జీకి ప్రత్యేక నమోదు సంఖ్య ఇవ్వడం, పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేయడం, సంబంధిత శాఖల అధికారుల బాధ్యతను స్పష్టంగా నిర్ధారించడం వంటి చర్యలు చేపడితే ఈ కార్యక్రమాలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుంది. ప్రజల సమస్యలను వినడమే కాదు, వాటికి శాశ్వత పరిష్కారం చూపడమే మంచి పరిపాలనకు నిజమైన నిదర్శనం. ప్రజా దర్బార్‌లు ఆ లక్ష్యాన్ని నెరవేర్చినప్పుడే ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం మరింత బలపడుతుంది.

## ఈ పర్మిట్ విధానాన్ని తప్పక అవలంబించాలి.




**డిస్టిక్ అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ అధికారిణి విశాలాక్షి**

**ఆలమూరు, పెన్ పవర్,జూలై 03;**వ్యవసాయ ఉత్పత్తుల రవాణాలో పారదర్శకత కోసం జులై 1 నుంచి ఈ-ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్ విధానం అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందేనని ప్రతి ఒక్కరు అవలంబించాలని జిల్లా డిస్ట్రిక్ట్ అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ శాఖ అధికారిణి కె ఎస్ వి విశాలాక్షి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రమైన ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో రామచంద్రపురం కార్యదర్శి పి.వాసుదేవరావు, అంబాజీపేట కార్యదర్శి ఐ రమేశ్ లతో కలిసి జిల్లాస్థాయిలో ఏఎంసీ కార్యదర్శులు, ట్రేడర్స్ లకు మరోసారి అవగాహన కార్యక్రమం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మార్కెట్ ఫీజులను యూపీఐ ద్వారా ఆన్‌లైన్‌లోనే చెల్లించాలని, చెల్లుబాటు అయ్యే ఈ-పర్మిట్ లేకుండా సరుకు రవాణాను చెక్‌పోస్టుల వద్ద అనుమతించబోమన్నారు. రైతులు,వ్యాపారులు కొత్త విధానాన్ని తప్పనిసరిగా పాటించాలన్నారు. వ్యాపారులు (ట్రేడర్స్) వారికున్న సందేశాలను నివృత్తి చేసారు.

## నియోజకవర్గ కన్వీనర్ గా తలారి సతీష్



**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,జులై 3 ;** పోలవరం నియోజకవర్గం లోని దళితుల హక్కుల పరిరక్షణ కొరకు తన వంతు కృషి చేస్తానని పోలవరం నియోజకవర్గం మాల మహానాడు కన్వీనర్ తలారి సతీష్ అన్నారు. శుక్రవారం జీలుగుమిల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏడు మండలాలలో మాల మహానాడు బలోపేతానికి రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు నల్లి రాజేష్ ఆధ్వర్యంలో కృషి చేస్తానని అన్నారు. ప్రతి పంచాయతీలలో మాల మహానాడు బలోపేతం చేసి దళితుల హక్కుల కొరకు కృషి చేస్తానని అన్నారు. దళితుల మేధావులు, మాల మహానాడు ప్రతినిధులు, అంబేద్కర్ యూత్ సంఘాలు సహకారాలతో ముందుకు వెళతానని అన్నారు. నియోజకవర్గ కన్వీనర్ గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ కి అభినందనలు తెలిపారు. జీలుగుమిల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొంతు రామారావు తలారి సతీష్ కి అభినందనలు తెలిపారు.

## తెదేపా సీనియర్ నేత మడకం నాగమ్మ మృతి



✸ కుటుంబానికి 5వేలు ఆర్థిక సాయం

**కూనవరం,పెన్ పవర్,జూలై3.** మండలంలో రేగులపాడు గ్రామానికి చెందిన తెదేపా పార్టీ సీనియర్ నాయకురాలు మడకం నాగమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించింది.పార్టీ తరపున ఆమె కుటుంబ సభ్యులకు మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు, మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు నేతృత్వంలో పార్టీ నాయకులు 5వేలు ఆర్థిక సాయం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి మడకం నాగమ్మ చేసిన సేవలను కొనియాడారు.ఆమె కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బోడ వెంకటేశ్వర్లు, రాము,కుంజ వెంకటేష్,బొగ్గ ముత్తయ్య,బొగ్గ నాగిరెడ్డి,సోడే వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తా ఎంపీడీఓ గోవింద్




**గోకవరం పెన్ పవర్ జులై 03:**-గోకవరం మండలం మేజర్ పంచాయతీపరిధిలోని సంజీవ్ నగర్ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యపై మండల ప్రజాపరిషత్ అధికారి వెంటనే స్పందించారు స్థానికులు త్రాగునీటి సమస్యపై ఎదుర్కొంటున్న ఇబ్బందుల పై ఆయన సంజీవ్ నగర్ కాలనీకి చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడిన ఎంపీడీవో గోవింద్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సంజీవయ్య నగర్ కాలనీలో ఉన్న త్రాగునీటి సమస్య పై నిరంతరం స్పందిస్తూ సమస్య పరిష్కారానికి అధికారులకు అనేకసార్లు వినతి పత్రం అందజేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న మండలం బిజెపి అధ్యక్షులు ఇనుకోటి బాపన్న దొర ను స్థానికులు అభినందిస్తున్నారు ఈ సందర్భంగా ఇనకోటి దొర మాట్లాడుతూ సంబంధిత శాఖ అధికారులతో వెంటనే సమన్వయం చేసి, కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవడం శుభ పరిణామమని కాలనీలో కొన్ని రోజులుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న సమస్యపై స్పందించి పరిష్కారానికి చర్యలు చేపడతానని భరోసా ఇవ్వడంతో ఎంపీడీవో గోవింద్‌కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు ఇలాగే ప్రజా సమస్యలపై వేగంగా స్పందించి పరిష్కారం చూపాలని స్థానికు ప్రజలు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తోలేటి రాంప్రసాద్ ఇజిన డాక్టర్ శీను టీడీపీ లాజర్ బొడ్డపాటి వీర చంద్రం, బిజ్జి రాజు స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులపై షిర్డీ సాయి విద్యార్థుల అవగాహన సర్వే




**ఆలమూరు, పెన్ పవర్,జూలై 03;**ప్రస్తుతం వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున వాటిపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఆలమూరు మండలం చెముడులంక శ్రీ షిర్డీ సాయి విద్యానికేతన్ విద్యార్థులు చేపట్టారు. శుక్రవారం చొప్పెల్ల పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ఎన్.లక్ష్మీ స్నేహ, డాక్టర్.అనంత రామకృష్ణ, డాక్టర్ టి.మాధురి లు వైద్య ఉద్యోగులతో కలిసి ఈ పాఠశాల చిన్నారులు గ్రామంలోని ఇంటింటికి తిరిగారు. సీజనల్ వ్యాధులపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అవి రాకుండా చేపట్టవలసిన చర్యలు వంటి విషయాలను వివరించారు.వీటికి సంబంధించి ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఉమా రాణి మాట్లాడుతూ తమ పాఠశాలలో సిబిఎస్‌సి ఐదు,ఆరు తరగతులు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ప్రాజెక్టు ఆధారిత అభ్యాసంలో భాగంగా ఇలా గ్రామాల్లో వైద్య అధికారుల సహకారంతో పర్యటన కార్యక్రమం చేపట్టారన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై వాస్తవ పరిస్థితులను అవగాహన కల్పించుకోవడంతోపాటు విద్యార్థుల్లో ఆలోచన శక్తి,సామాజిక బాధ్యత పెంపొందించడానికి ఈ కార్యక్రమం రూపొందించామన్నారు. పుస్తకాల్లోని విజ్ఞానంతో పాటు జీవితాన్ని నేర్పించే అనుభవాలను కూడా విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వివరించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని గ్రామాలలో తరుచూ వచ్చే సీజన్‌ల్ వ్యాదులకు సంబంధించిన సర్వే చేపట్టారన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన వైద్య బృందానికి,ఉపాద్యాయులకు ఉమారాణి కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు అండగా - సంధిపూడి హెల్పింగ్ హేండ్స్ యువకులు.

✸ ప్రతినెల ఒక నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత




**ఆలమూరు, పెన్ పవర్,జూలై 03;**ఆలమూరు మండల పరిధిలోని సంధిపూడి గ్రామానికి చెందిన కొంతమంది యువకులు హెల్పింగ్ హాండ్స్ పేరున ప్రతీ నెల ఒక నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నారు.3500 రూపాయలు విలువచేసే నిత్యవసర సామాగ్రి నిరుపేద కుటుంబాలకు అందిస్తున్న యువకులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి.ప్రతి గ్రామంలో యువకులు ఇటువంటి కార్యక్రమాలు చేపడితే నిరుపేదలకు అండగా ఉండవచ్చు. అలాగే ఇలాంటి యువకులు దేశానికి ఆదర్శం. దీనిలో భాగంగా ఈనెల ఉంగరాల సత్యవతి,అన్నదేవుల నాగమణి కుటుంబాలకు నిత్యవసర వస్తువులు సామాగ్రిని అందజేశారు. గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటామని యువత తెలియజేశారు. ఈ మేరకు హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులను పలువురు గ్రామస్తులు అభినందించారు.

**కృతి శెట్టి: బేబీ పింక్‌లో బాడీ - గ్లామ్ ఫోటోషూట్ & రైజింగ్ ఫిల్మ్ కెరీర్**



# ప్రతి రోజు ఒక కొత్త బ్రాండ్: కోట్లు కొల్లగొడుతున్న జాన్వీ!



బాలీవుడ్ స్టార్ కిడ్, టాలీవుడ్ క్రేజీ బ్యూటీ జాన్వీ కపూర్ వెండితెరపైనే కాదు.. డిజిటల్ ప్రపంచంలోనూ తిరుగులేని సామ్రాజ్యాన్ని సృష్టిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 2.67 కోట్లకు పైగా ఉన్న ఫాలోయింగ్, ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఉన్న క్రేజ్‌ను ఈ యంగ్ బ్యూటీ క్యాష్ చేసుకుంటున్న తీరు చూస్తుంటే ట్రేడ్ వర్గాలు సైతం ముక్కున వేలేసుకుంటున్నాయి. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు ఈ భామతో ప్రమోషన్స్ చేయించేందుకు క్యూ కడుతుండటంతో జాన్వీ సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రస్తుతం కార్పొరేట్ కంపెనీల డిజిటల్ షోరూమ్‌లుగా మారిపోయాయి.

ఇన్‌స్టాగ్రామ్‌లో జాన్వీ కపూర్ పోస్ట్ చేసే ఒక్కో ప్రమోషనల్ కంటెంట్ వెనుక భారీ వ్యాపార సామ్రాజ్యం దాగి ఉంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం..ఈ భామ ఒకే ఒక్క యాడ్ పోస్ట్ లేదా రీల్ కోసం సుమారు 7 లక్షల నుండి 10 లక్షల వరకు వసూలు చేస్తోంది. అలాగే ఎక్స్ ఖాతాలో చేసే పోస్టులకు లక్షల్లో డిమాండ్ చేస్తోంది. కేవలం విడివిడి పోస్టులే కాకుండా ఒప్పో, లెన్స్‌కార్ట్, తుమి, హావెల్స్ వంటి అగ్రశ్రేణి కంపెనీలకు గంపగుత్తగా (బల్క్ ప్యాకేజీ) బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ.. ఏడాదికి 1 కోటి నుండి 2.5 కోట్ల వరకు ఒప్పందాలు కుదుర్చుకుంటోందని టాక్ వినిపిస్తోంది.

నెలవారీ లెక్కలు చూస్తే.. జాన్వీ కపూర్ డిజిటల్ ఆదాయం ఊహకందని స్థాయిలో ఉంది. ఒక నెలలో కనీసం డజనుకు పైగా విభిన్న బ్రాండ్స్ (లైఫ్ స్టైల్, గ్యాడ్జెట్స్, బ్యూటీ ప్రొడక్ట్స్) ప్రకటనలను నిరంతరాయంగా పోస్ట్ చేస్తూనే ఉంటుంది. ఈ రకంగా చూసినా.. సోషల్ మీడియా వేదికల ద్వారానే ఈ బ్యూటీ నెలవారీ ఆదాయం 1.5 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ప్రస్తుతం డిజిటల్ మార్కెట్లో ఇంతటి క్రేజ్, కమర్షియల్ వాల్యూ ఉన్న మరో స్టార్ బ్యూటీ బాలీవుడ్‌లో లేరనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

కేవలం డిజిటల్ ప్రమోషన్స్ మాత్రమే కాకుండా... సినిమాల పరంగానూ జాన్వీ కపూర్ పారితోషికం ఆకాశాన్ని తాకుతోంది. హిందీ చిత్రసీమలో ఈ భామ నటిస్తున్న ఒక్కో సినిమాకు బడ్జెట్ – ప్రొడక్షన్ హౌస్‌ను బట్టి సుమారు 5 కోట్ల నుండి 6 కోట్ల వరకు రెమ్యునరేషన్ అందుకుంటోంది. నటనకు ప్రాధాన్యమున్న పాత్రలతో పాటు గ్లామర్ పాత్రలకు సమన్యాయం చేస్తుండటంతో బాలీవుడ్ మేకర్స్ ఈ యంగ్ బ్యూటీ అడిగినంత ఇచ్చేందుకు వెనుకాడటం లేదు.

మరోవైపు.. సౌత్ ఇండియాలో (టాలీవుడ్‌లో) జాన్వీ కపూర్ ఎంట్రీ ఒక సంచలనంగా మారింది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన నటించిన –దేవర– చిత్రానికి గానూ దాదాపు 2 కోట్ల నుండి 3 కోట్ల వరకు పారితోషికం అందుకున్నట్లు టాలీవుడ్ టాక్. ఇక గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ క్రేజీ ప్రాజెక్ట్ –పెద్ది– కోసం దాదాపు 4 కోట్ల పారితోషికాన్ని వసూలు చేసిందని ప్రచారం ఉన్నా.. దానిపై అధికారికంగా క్లారిటీ లేదు. ఇలా సినిమాలు, బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ జాన్వీ కపూర్ సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది.

**శివంగి వర్మ సొగసైన లుక్స్**



## టీమిండియాతో వన్డే సిరీస్‌కు ఇంగ్లండ్ జట్టులో కొత్త ముఖం

**భారత్‌తో వన్డే సిరీస్‌కు 16 మందితో ఇంగ్లండ్ జట్టు ప్రకటన**

**యువ ఆల్‌రౌండర్ జేమ్స్ కోల్స్, పేసర్ జోష్ టంగ్‌లకు తొలిసారిగా చోటు**

**గాయం నుంచి కోలుకుని జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన జోఫ్రా ఆర్చర్**

**కెప్టెన్‌గా హ్యారీ బ్రూక్.. జట్టులో రూట్, బట్లర్ వంటి సీనియర్లు**

**గాయాల కారణంగా బ్రైడన్ కార్స్, జేమీ ఓవర్టన్‌లకు విశ్రాంతి**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ నెలలో భారత్‌తో జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం ఇంగ్లండ్ తమ జట్టును ప్రకటించింది. 16 మంది సభ్యులతో కూడిన ఈ జట్టులో ఓ కొత్త ఆటగాడికి తొలిసారిగా అవకాశం కల్పించారు. ససెక్స్ యువ ఆల్‌రౌండర్ జేమ్స్ కోల్స్ ను ఈ సిరీస్ కు ఎంపిక చేశారు. టెస్టుల్లో రాణించిన ఫాస్ట్ బౌలర్ జోష్ టంగ్‌కు కూడా తొలిసారిగా వన్డే జట్టు నుంచి పిలుపు అందింది. మరోవైపు, స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ తిరిగి 50 ఓవర్ల జట్టులోకి రావడం ఇంగ్లండ్‌కు బలాన్నిచ్చింది.

2027 ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని ఇంగ్లండ్ జట్టును ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. 21 ఏళ్ల లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్, లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ అయిన జేమ్స్ కోల్స్‌ను దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తుండటంతో జట్టులోకి తీసుకున్నారు. అతనితో పాటు లియామ్ డాసన్‌ను కూడా ఎంపిక చేయడం ద్వారా స్పిన్ బౌలింగ్ వనరులను పటిష్టం చేసుకోవాలని ఇంగ్లండ్ భావిస్తోంది. టెస్టుల్లో మంచి ప్రదర్శన కనబర్చినందుకు జోష్ టంగ్‌కు వన్డేల్లో అవకాశం దక్కింది. గాయాల నుంచి కోలుకున్న గస్ అట్కిన్సన్, సాకిబ్ మహమూద్ కూడా తిరిగి జట్టులో చేరారు. గాయాల కారణంగా బ్రైడన్ కార్స్, జేమీ ఓవర్టన్ ఈ సిరీస్‌కు దూరమయ్యారు. హ్యారీ బ్రూక్ కెప్టెన్సీలో బరిలోకి దిగుతున్న ఈ జట్టులో జోస్ బట్లర్, జో రూట్, బెన్ డకెట్ వంటి అనుభవజ్ఞులైన బ్యాటర్లు ఉన్నారు. మరోవైపు, ఈ సిరీస్ కోసం భారత్ పూర్తి స్థాయి జట్టుతో బరిలోకి దిగుతోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా వంటి కీలక ఆటగాళ్లు ఆడనున్నారు. జులై 14న ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి వన్డే జరగనుండగా, 16న కార్డిఫ్, 19న లార్డ్స్‌లో మిగిలిన రెండు మ్యాచ్‌లు జరుగుతాయి.

**ఇంగ్లండ్ వన్డే జట్టు:**
హ్యారీ బ్రూక్ (కెప్టెన్), జో రూట్, విల్ జాక్స్, బెన్ డకెట్, జోస్ బట్లర్, జాకబ్ బెథెల్, శామ్ కరన్, రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, టామ్ బాంటన్, జేమ్స్ కోల్స్, లియామ్ డాసన్, సాకిబ్ మహమూద్, ఆదిల్ రషీద్, జోష్ టంగ్.

## భారత్‌ను ఓడించడం మా వల్ల కాదు.. టీమిండియాపై పాక్ హెడ్ కోచ్ ప్రశంసలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** వైట్ బాల్ క్రికెట్‌లో భారత జట్టుకి తిరుగులేదని, ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత పవర్‌ఫుల్ జట్టు టీమిండియా అంటూ పాకిస్థాన్ క్రికెట్ జట్టు హెడ్ కోచ్ మైక్ హెస్సన్ ప్రశంసల జల్లు కురిపించాడు. పాకిస్థాన్ మాత్రమే కాకుండా ప్రపంచంలోని ప్రతీ జట్టు ఇండియాని ఓడించడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతుందని ఆయన కొనియాడాడు. ఇటీవల పాకిస్థాన్ జట్టు ప్రదర్శనలపై వస్తున్న విమర్శలకు స్పందిస్తూ మైక్ హెస్సన్ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

**పాకిస్థాన్ కోచ్ మైక్ హెస్సన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్:**
పాక్ జట్టుపై వస్తున్న విమర్శలను తిప్పికొడుతూ మైక్ హెస్సన్ మాట్లాడుతూ.. గతేడాది ఆసియా కప్‌లో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లు మినహా మిగిలిన అన్ని మ్యాచ్‌ల్లో మేం గెలిచాం.. వాస్తవం ఏంటంటే ప్రస్తుతం ప్రపంచంలోని ఏ జట్టైనా భారత్‌ను ఓడించడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతోంది. కేవలం పాక్ మాత్రమే కాదు.. ప్రతి జట్టూ ఇదే పరిస్థితిని ఎదుర్కొంటోందన్నాడు. తప్పో ఒప్పో పక్కన పెడితే భారత్‌తో ఆడేటప్పుడు పాకిస్థాన్ ప్రదర్శన ఎలా ఉందన్న దాని ఆధారంగానే మా జట్టును అంచనా వేస్తుంటారు. పాక్ పెద్ద టోర్నీల నాకౌట్ దశల్లో నిలకడగా చోటు దక్కించుకునే జట్టుగా ఎదగాలంటే, కేవలం భారత్ గురించే కాకుండా అన్ని జట్లపైనా క్రమం తప్పకుండా విజయాలు సాధించాల్సి ఉంది.

**భారత్ వర్సెస్ పాక్ హెడ్ టు హెడ్ రికార్డులు:**
ఆసియా కప్ 2025 టోర్నీలో భారత్‌తో ఫైనల్‌తో సహా మూడు మ్యాచ్‌లు ఆడిన పాకిస్థాన్.. ఈ మూడింటిలోనూ ఘోర ఓటమిపాలైంది. అలాగే ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో దాయాదీ దేశాలు ఒకసారి తలపడగా అక్కడ కూడా భారత్‌నే విజయం సాధించింది. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో ఓడినప్పటికీ, ఆ తర్వాత జరిగిన వరుసగా మూడు మెగా టోర్నీల్లో (ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025, ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024, 2026) భారత్ విజేతగా నిలిచి వైట్ బాల్ క్రికెట్‌లో తన ఆధిపత్యాన్ని చాటుకుంది.

**ఇంగ్లాండ్ సిరీస్‌పై భారత్ కన్ను:**
టీ20 ఫార్మాట్‌లో వరుసగా 16 ద్వైపాక్షిక సిరీస్‌లు గెలిచిన రికార్డు ఉన్న భారత్‌కు.. ఇటీవలే పసికూన ఐర్లాండ్ చేతిలో రెండు టీ20ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయి ఊహించని షాక్ తగిలింది. ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న ఇండియన్ టీమ్ ఆ ఓటమి నుంచి తేరుకుని తిరిగి పుంజుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఐదు మ్యాచ్‌ల ఈ టీ20 సిరీస్‌లో భాగంగా జరిగిన తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కాగా, రెండో టీ20 మ్యాచ్ రేపు (శనివారం) జరగనుంది.

## సౌతాఫ్రికాని ఓడించిన ఇంగ్లాండ్.. ఫైనల్‌లో ఆస్ట్రేలియాతో బ్లాక్‌బస్టర్ పోరు



**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల టీ20 వరల్డ్ కప్ రెండో సెమీఫైనల్లో ఇంగ్లాండ్ జట్టు అద్భుత విజయం సాధించింది. గురువారం (జులై 2న) కెన్నింగ్టన్ ఓవల్ వేదికగా జరిగిన ఉత్కంఠభరిత పోరులో సౌతాఫ్రికాపై 40 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్లోకి దూసుకెళ్లింది. గత 2023 టీ20 వరల్డ్ కప్, 2025 వన్డే వరల్డ్ కప్ సెమీఫైనల్స్‌లో సౌతాఫ్రికా చేతిలో ఎదురైన పరాజయాలకు ఇంగ్లాండ్ ఈ విజయంతో ప్రతీకారం తీర్చుకుంది. జూలై 5న లార్డ్స్ మైదానంలో జరగబోయే ప్రతిష్టాత్మక ఫైనల్ పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాతో ఇంగ్లాండ్ తలపడనుంది.

**ఇంగ్లాండ్ రికార్డు భాగస్వామ్యం:**
టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్‌కు ఆరంభంలో గట్టి షాక్‌లు తగిలాయి. సౌతాఫ్రికా బౌలర్లు మరిజానే కాప్, షబ్నిమ్ ఇస్మాయిల్ ధాటికి పవర్‌ప్లే ముగిసేసరికి ఇంగ్లాండ్ 22 రన్స్‌కే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్రమంలో ఇస్మాయిల్.. అమీ జోన్స్‌ను అవుట్ చేయడంతో మహిళల టీ20 వరల్డ్ కప్ చరిత్రలోనే 50 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా రికార్డు సృష్టించింది. ఈ దశలో గాయం నుంచి కోలుకుని జట్టులోకి వచ్చిన కెప్టెన్ నాట్ సివర్–బ్రంట్ (47 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్సర్‌తో 75 పరుగులు) , మాజీ కెప్టెన్ హీథర్ నైట్ (47 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్సర్‌తో 58 పరుగులు)తో కలిసి ఇన్నింగ్స్‌ను అద్భుతంగా నిర్మించింది. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 133 పరుగుల రికార్డు భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మహిళల టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ చరిత్రలోనే ఇదే అత్యధిక భాగస్వామ్యం కావడం విశేషం.

**చేతులెత్తేసిన సౌతాఫ్రికా బ్యాటర్లు:**
170 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికాకు ఓపెనర్లు లారా వోల్వార్డ్ (17), తజ్మిన్ బ్రిట్స్ (51) మంచి ఆరంభాన్ని ఇచ్చారు. మొదటి వికెట్‌కు 43 పరుగులు జోడించిన తర్వాత వోల్వార్డ్‌ను లిన్సే స్మిత్ అవుట్ చేసి బ్రేక్ త్రూ ఇచ్చింది. ఆ తర్వాత ఇంగ్లాండ్ బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్‌తో సౌతాఫ్రికాను ఒత్తిడిలోకి నెట్టారు. చార్లీ డీన్ ప్రమాదకరమైన బ్రిట్స్, మరిజానే కాప్‌లను అవుట్ చేయగా, లారెన్ బెల్, ఫ్రేయా కెంప్, సోఫీ ఎక్లెస్టోన్ తలో వికెట్ తీసి సౌతాఫ్రికా బ్యాటింగ్ లైన్‌అప్‌ను దెబ్బతీశారు. సౌతాఫ్రికా జట్టులో బ్రిట్స్ (51) మినహా మరెవ్వరూ రాణించలేకపోయారు. దీంతో దక్షిణాఫ్రికా నిర్ణీత ఓవర్లలో 130 పరుగులకే పరిమితమై, 40 రన్స్ తేడాతో ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. టోర్నీలో ఇప్పటి వరకు ఓటమి ఎరుగని ఆస్ట్రేలియా వర్సెస్ ఇంగ్లాండ్ జట్లు ఇప్పుడు ట్రోఫీ కోసం ఫైనల్లో పోటీపడనున్నాయి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com